జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :160 పేజీలు 8 వెల : 5 శనివారం 28 మార్చి 2026






ఆలయ అర్చకులు ఇతర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భద్రాద్రిలో జరుగుతున్న సీతారామయ్య కల్యాణాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి శ్రీరాముని భక్తులు భారీగా తరలివచ్చారు. శ్రీరామ నామస్మరణతో మిథిలా స్టేడియం ప్రాంగణం మార్మోగింది. ”



- పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సిఎం దంపతులు
- రామనామమంతో మార్మోగిన భద్రాద్రి..
- భారీగా హాజరైన ప్రజలు
- పలువురు మంత్రులు, ప్రముఖుల రాక

# కమనీయం.. సీతారామ కళ్యాణం

## మిథిలా మండపంలో కన్నుల పడువగా కళ్యాణోత్సవం




భద్రాచలంలో వైభవంగా శ్రీసీతారాముల కల్యాణం

2లో..



గొల్లపల్లి కళ్యాణోత్సవంలో పాల్గొన్న కెటిఆర్

2లో..



2లో..

### అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం

బాలరాముడిపై సూర్యకిరణాలతో తిలకం తిలకించి, పులకించిన భక్తజనం

# ఇంధనంపై ఎక్సైజ్ డ్యూటీ తగ్గింపు

## ప్రధానికి చంద్రబాబు, లోకేశ్ అభినందనలు



అమరావతి: పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం తగ్గింపును ఏపీ స్వాగతిస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. సవాళ్ల సమయంలో నాయకత్వ పటిమ బయటపడుతుందన్నారు. క్లిష్టపరిస్థితుల్లో దేశానికి స్థిరత్వం కల్పిస్తున్న మోదీ నేతృత్వం దేశానికి ఓ వరమన్నారు. అనేక దేశాలు ఇంధన ధరల భారం ప్రజలపై మోపుతున్నాయి. భారత్ మాత్రం ప్రజా ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకుంటోంది. ఇది ఎన్డీయే ప్రభుత్వ ప్రజా ప్రాధాన్యానికి నిదర్శనం అని చంద్రబాబు అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. పెట్రోల్, డీజిల్‌పై సుంకాలు తగ్గించిన ప్రధానికి మంత్రి నారా లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలపై భారం పడకుండా ప్రధాని తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. ఎక్సైజ్ సుంకం లీటర్ పెట్రోల్‌పై రూ.10, డీజిల్‌పై పూర్తిగా రద్దు చేసినట్లు చెప్పారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వమని ఎన్డీయే నిరూపించుకుందని అన్నారు.




# ఉరుములు,మెరుపులతో కుమ్మేసిన వర్షం..

- మూడ్రోజుల్లో ఈదురుగాలుల వర్షం
- తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ హెచ్చరిక

హైదరాబాద్: వేసవి భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ కాస్త ఉపశమనం కలిగించే వార్తను అందించింది. గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలతో సతమతమవుతున్న ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో రానున్న మూడు రోజుల పాటు వాతావరణం చల్లబడనుందని అంచనా వేసింది. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణపై ప్రస్తుతం ఉన్న వాతావరణ ద్రోణి ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. మరఠ్వాడా నుంచి కర్ణాటక తీరం వరకు సముద్ర మట్టానికి సుమారు 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడిన ఈ ద్రోణి కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో మార్పులు సంభవించాయి. దీని ఫలితంగా శుక్ర, శని, ఆదివారాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

ముఖ్యంగా వర్షం కురిసే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని, ఉరుములు మెరుపులతో కూడిన జల్లులు పడతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

అయితే.. ఈ ఉపశమనం తాత్కాలికమేనని, వచ్చే వారం నుంచి ఎండల తీవ్రత మళ్లీ పెరిగే అవకాశం ఉందని, సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు అధికం కావచ్చని అధికారులు వెల్లడించారు.



2లో..

## కోర్టుల్లో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలి

మహిళా జడ్జీల పదోన్నతిపై దృష్టి సారించాలి

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్




2లో..

# పశ్చిమాసియా యుద్ధంతో ఇంధన సరఫరాలో సమస్యలు

- సమస్యలను పర్యవేక్షించేందుకు రాజ్‌నాథ్ నేతృత్వంలో కమిటీ
- పెట్రో ధరలపై ఎక్సైజ్ సుంక్ తగ్గించిన కేంద్రం
- పెట్రోల్‌పై రూ.13, డీఇల్‌పై 10 తగ్గిస్తూ ఆదేశం

పెరిగిన దిగుమతి వ్యయాన్ని తట్టుకుని చమురు సంస్థల రికవరీకి తాజాగా కేంద్రం తీసుకున్న చర్య ఉపయోగపడుతుంది. మరోవైపు, దేశవ్యాప్తంగా రిటైల్ ఔట్‌లెట్స్ యథాప్రకారం పనిచేస్తున్నాయని, అన్ని పంపుల్లోనూ తగినన్ని పెట్రోల్, డీజిల్ స్టాక్‌లు ఉన్నాయని పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది.



2లో..

## పారాక్వాట్ గడ్డి మందును నిషేధించండి

- దీంతో ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి
- పొలాలు, నీరు కలుషితం అవుతున్నాయి
- లోక్‌సభలో వరంగల్ ఎంపి కడియం కావ్య డిమాండ్

# ఇక తెలంగాణ ఆడబిడ్డ పార్టీ

- 25న పార్టీ పేరును,జెండాను, ఎజెండాను ప్రకటిస్తా
- మేడ్చల్ మునీరాబద్ వేదికగా పార్టీని వెల్లడిస్తా
- శ్రీరామనవమి రోజు కాబట్టి ప్రకటన చేస్తున్నా
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటన

బీసీలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ రాజకీయాలను శ్రీరాముడి స్ఫూర్తితో గమనించాలని కవిత అన్నారు. 'నేను నిజామాబాద్ బిడ్డను.. నిజామాబాద్ మట్టి మంచిది.. ఇక్కడ తీసుకునే ఏ నిర్ణయమైనా సక్సెస్ అయింది' అని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు సంపూర్ణంగా సాధించలేకపోయామన్నారు. రోజు ప్రజల అవస్థలు చూస్తున్నామని కవిత వ్యాఖ్యానించారు.



2లో..

# మిషన్ కర్మయోగిలో ఎపి ఆదర్శం

ఇది గర్వకారణమని పేర్కొన్న చంద్రబాబు



**అమరావతి:** దేశవ్యాప్తంగా అమలవు తున్న మిషన్ కర్మయోగిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జాతీయస్థాయిలో ఆదర్శంగా నిలవడం గర్వకారణంగా ఉందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సాంకేతికత ఆధారిత శిక్షణ ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల పని తీరు మెరుగుపడుతోందని.. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని ప్రశంసించారు. ఐజీఓటీలో ఏపీ తరఫున కోటికిపైగా కోర్సులు పూర్తి చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు కర్మయోగి భారత్ చేసిన ట్వీట్‌ను ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు రీట్వీట్ చేశారు. ఈ విజయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు మరో ముఖ్యమైన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఏప్రిల్ 2 నుంచి 8 వరకు 'సాధన సప్తాహ' జాతీయ లెర్నింగ్ వీక్‌ను నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వారం రోజులపాటు అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు చురుకుగా పాల్గొని నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) కోర్సును పూర్తి చేయడం తప్పనిసరి చేయడం జరిగిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# పశ్చిమాసియాలో ఘర్షణలు

## హోర్ముజ్ జలసంధి మూసివేత భయాల

## తాజా పరిస్థితులపై సిఎంలో ప్రధాని మోడీ చర్చ

న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో ఘర్షణలు, హోర్ముజ్ జలసంధి మూసివేత భయాల కారణంగా అంతర్జాతీయ సంక్షోభం తలెత్తడంతో రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఇంధన సంక్షోభంపై చర్చించారు. పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ, ఎరువుల సరఫరాకు ఎదురవుతున్న సమస్యలు, రాష్ట్రాల సన్నద్ధతను సమీక్షించారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రకటించిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు మినహా తక్కిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు. దేశ ఇంధన అవసరాలను తీర్చేందుకు, ఇంధన సరఫరా స్థిరంగా ఉండేందుకు కేంద్రం పలు చర్యలు తీసుకుంటోంది. అయితే క్షేత్రస్థాయిలో అమలు కోసం రాష్ట్రాల సహకారాన్ని ఇప్పటికే కోరింది. పశ్చిమాసియాలో పరిస్థితుల ప్రభావం అంతర్జాతీయంగా అన్ని దేశాలపై పడిందని, భారత్‌పైనా ప్రభావం ఉందని ప్రధాని మోదీ పార్లమెంటు ఉభయసభల్లోనూ ప్రకటించారు. కోవిడ్ మహమ్మారిని సమష్టిగా ఎదుర్కొన్నట్టే తాజా పరిస్థితులను కేంద్రం, రాష్ట్రాలు కలిసికట్టుగా ఎదుర్కోవాలని



పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువుల సరఫరాకు ఎలాంటి అవాంతరం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని రాష్ట్రాలను కోరారు. టీమిండియా స్పిరిట్‌తో పనిచేసి దేశానికి మార్గదర్శకంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రులతో మోదీ తాజాగా వర్చువల్ సమావేశంలో పాల్గొనడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రధానమంత్రి నిర్వహించిన వర్చువల్ మీట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయి, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, జేకే సీఎం ఒమర్ అబ్దుల్లా, పంజాబ్

# కమనీయం..సీతారామ కళ్యాణం



భద్రాచలం: శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవం కన్నులపండువగా కొనసాగింది. వేదపండితుల మంత్రోచ్చారణలతో రఘురాముడి కళ్యాణం రమణీయంగా సాగింది. రాములవారిని, సీతమ్మను మిథిలా మండపంలో వేంచేసి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీంతో భద్రాచలం వీధులు రామనామ స్మరణతో మార్మోగాయి. తెలంగాణ ప్రభుత్వం తరపున స్వామి వారికి సీఎం రేవంత్‌రెడ్డి, గీత దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కల్యాణోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ భూమిపూజ చేశారు. తొలి విడతలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవంఅంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా స్టేడియంలోని మండపంలో వేద మంత్రోచ్చరణల నడుమ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీసీతారాములను పల్లకిలో ఊరేగింపుగా మండపానికి తీసుకొచ్చారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు స్వామివారి కల్యాణ ఘట్టం మొదలైంది. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యల శిరస్సుపై ఆలయ అర్చకులు జీలకర్ర, బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. అనంతరం తలంబ్రాల వేడుక నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇతర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భద్రాద్రిలో జరుగుతున్న సీతారామయ్య కల్యాణాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి శ్రీరాముని భక్తులు భారీగా తరలివచ్చారు. శ్రీరామ నామస్మరణతో మిథిలా స్టేడియం ప్రాంగణం మార్మోగింది. సీతారాముల కల్యాణం సందర్భంగా మిథిలా స్టేడియంతో పాటు రామయ్య దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులు భారీగా తరలిరావడంతో.. వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా దేవస్థానం అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. లక్షల మంది భక్తులు ఆలయానికి చేరుకుని పెళ్లి వేడుకను కనులవిందుగా తిలకించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగలేటి సహా పలువురు ప్రముఖులు వేడుకలో పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి కుటుంబసమేతంగా సారపాక హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అనంతరం రోడ్డుమార్గాన భద్రాద్రి రాములవారి ఆలయం వద్దకు వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామిఅమ్మవార్ల వివాహ మహోత్సవానికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఉదయం 11:35 నుంచి మధ్యాహ్నం 12:25 వరకు మిథిలా స్టేడియంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం సారపాక హెలిప్యాడ్ నుంచి హైదరాబాద్‌కు తిరిగి బయలుదేరారు.



## అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం

అయోధ్య: శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా అయోధ్యలోని భవ్య రామమందిరంలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. శుక్రవారం మధ్యాహ్నం సరిగ్గా 12:00 గంటలకు అభిజిత్ ముహూర్తంలో బాలరాముడి నుదుటిపై సూర్య కిరణాలు తిలకంలా మెరిసిపోయాయి. సైన్స్, ఆధ్యాత్మికత కలబోతగా జరిగిన ఈ 'సూర్య తిలకం' వేడుకను చూసి లక్షలాది మంది భక్తులు పులకించి పోయారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ సూర్య తిలక వేడుకను నిర్వహించారు. మధ్యాహ్నం 12:00 గంటలకు ప్రారంభమై సుమారు కొన్ని నిమిషాల పాటు ఈ కాంతి తిలకం రామ్ లల్లాను ప్రకాశింపజేసింది. ఐఐటీ రూర్కీ శాస్త్రవేత్తల నేతృత్వంలో రూపొందించిన ఆ÷-టో-మెకానికల్ సిస్టమ్ ద్వారా సూర్య కిరణాలు నేరుగా విగ్రహంపై పడేలా ఎ÷-లాన్ చేశారు. ఈ అద్భుత దృశ్యాన్ని వీక్షించేందుకు దేశ విదేశాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంతో పాటు అయోధ్య అంతటా ఏర్పాటు చేసిన భారీ ఎల్‌ఈడీ స్క్రీన్ల ద్వారా భక్తులు ఈ వేడుకను ప్రత్యక్షంగా వీక్షించారు. సూర్య కిరణం రామ్ లల్లా నుదుటిపై పడగానే భక్తులు 'జై శ్రీరామ్' అంటూ చేసిన నినాదాలతో అయోధ్య నగరం మారుమోగిపోయింది. సూర్యవంశీయుడైన శ్రీరాముడికి సూర్యభగవానుడే స్వయంగా తిలకం దిద్దినట్లుగా ఉన్న ఈ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ అద్భుతం భక్తులకు కనువిందు చేయడమే కాకుండా భారతీయ ఇంజనీరింగ్ నైపుణ్యానికి ప్రతీకగా నిలిచింది.

# పశ్చిమాసియా యుద్ధంతో ఇంధన సరఫరాలో సమస్యలు




న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధంతో దేశంలో గ్యాస్, క్రూడ్ ఆయిల్ సరఫరాలో సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో కేంద్ర కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కేంద్ర మంత్రులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ ఈ కమిటీకి నేతృత్వం వహిస్తారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురి ఇందులో సభ్యులుగా ఉంటారు. మరోవైపు సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ఎలాంటి భారం పడకుండా పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను కేంద్రం తగ్గించింది. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ.13 నుంచి రూ.3కు తగ్గించింది. లీటరుకు రూ.10గా ఉన్న డీజిల్ ఎక్సైజ్ సుంకాన్ని పూర్తిగా రద్దు చేసింది. హోర్ముజ్ జలసంధి మూసివేత భయాలు, మధ్యప్రాచ్య దేశాల మధ్య కొనసాగు తున్న యుద్ధంతో అంతర్జాతీయంగా చమురు సరఫరాకు అవాంతరాలు తలెత్తుతున్నాయి. పెరిగిన దిగుమతి వ్యయాన్ని తట్టుకుని చమురు సంస్థల రికవరీకి తాజాగా కేంద్రం తీసుకున్న చర్య ఉపయోగపడుతుంది. మరోవైపు, దేశవ్యాప్తంగా రిటైల్ ఔట్‌లెట్స్ యథాప్రకారం పనిచేస్తున్నాయని, అన్ని పంపుల్లోనూ తగినన్ని పెట్రోల్, డీజిల్ స్టాక్‌లు ఉన్నాయని పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది. వదంతులు నమ్మవద్దని, ప్యానిక్ కొనుగోళ్లకు పాల్పడవద్దని వినియోగదారులను కోరింది. దేశంలో ఇంధన కొరతను అధిగమించేందుకు ప్రయత్నాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం.. ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది. డీజిల్, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్ ల ఎగుమతిపై సుంకాన్ని విధించింది. అయితే, వీటి ధరలను ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షిస్తామని తెలిపింది. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ ఛైర్మన్ వివేక్ చతుర్వేది ప్రకటన చేశారు. యుద్ధం కారణంగా ఇంధన సరఫరాలో అంతరాయం, ముడి చమురు ధరలు

పెరుగుదలతో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు నష్టాలను ఎదుర్కొంటున్నాయని వివేక్ చతుర్వేది పేర్కొన్నారు. వీటిని పూడ్చడానికే పెట్రోల్, డీజిల్‌లపై ఎక్సైజ్ డ్యూటీల్లో కోత విధించామన్నారు. వీటివల్ల వినియోగదారులకు నేరుగా ప్రయోజనం చేకూరనప్పటికీ.. చమురు మార్కెటింగ్ కంపెనీలకు ఊరట లభించనుందన్నారు. ఈ చర్యల వల్ల వచ్చే పదిహేను రోజుల్లో రూ. ఏడు వేల కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వం కోల్పోతుందన్నారు. మరోవైపు, ఎగుమతులను అరికట్టడానికి

డీజిల్, ఏటీఎఫ్‌లపై అదనపు సుంకాలను విధించామని సీబీఐటీ ఛైర్మన్ పేర్కొన్నారు. వీటి వల్ల వచ్చే పదిహేను రోజుల్లో ప్రభుత్వానికి రూ.1500 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. దేశీయంగా డీజిల్, ఏటీఫ్‌లు అందుబాటులో ఉంచడానికే ఈ చర్యలు తీసుకున్నామన్నారు.

## కోర్టుల్లో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలి

న్యూఢిల్లీ: కోర్టుల్లో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలని, ప్రధానంగా మహిళా జడ్జీల పదోన్నతిపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు సిజెఐ గతవారం 25 హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులకు లేఖ రాశారని సంబంధిత వర్గాలు శుక్రవారం తెలిపాయి. న్యాయవ్యవస్థలో జడ్జీల ఖాళీల భర్తీ విషయాన్ని, ధర్మాసనాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాల్సిన అవసరముందని లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా కోర్టుల్లో మహిళా జడ్జీల సంఖ్య తక్కువగా ఉందని అన్నారు. కొలీజియం సిఫారసులను ఆలస్యం చేయవద్దని, ఖాళీ కానున్నాయని తెలిసిన వెంటనే వాటిని భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన జడ్జీలకు సూచించారు. న్యాయరంగంలోని మరింత మంది మహిళలు వచ్చేలా న్యాయవ్యవస్థలో పెద్ద ఎత్తున సంస్థాగత మార్పులు చేపట్టాల్సి వుందని మార్చి8న అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. హైకోర్టు కొలీజియంలు జడ్జీల పదవుల భర్తీ కోసం ప్రతిభావంతులైన మహిళా జడ్జీలను మినహాయించకుండా, వారిని కేటాయించడం ఒక నిబంధనగా పరిగణించాలని అన్నారు. పదోన్నతి కోసం తమ పరిశీలన పరిధిని విస్తృతం చేయాలని, తమ రాష్టాల్లోని, సుప్రీంకోర్టులో న్యాయవాదులుగా ప్రాక్టీస్ చేస్తున్న మహిళా న్యాయవ్యాదులను కూడా చేర్చుకోవాలని హైకోర్టు జడ్జీలకు సూచించారు. ప్రస్తుతం వివిధ హైకోర్టుల్లో పలువురు మహిళలు ప్రధాన జడ్జీలుగా విధులు నిర్వహిస్తున్నారని, పంజాబ్, హర్యానా హైకోర్టులో 18మంది మహిళా జడ్జీలు ఉన్నారని పేర్కొన్నారు. మద్రాస్, ముంబయి హైకోర్టుల్లో కూడా సుమారు 12మంది మహిళా జడ్జీలు ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో పనిచేస్తున్న న్యాయాధికారుల్లో మహిళలు సుమారు 36.3శాతం ఉన్నారని సిజెఐ పేర్కొన్నారు. ఇది ఒక సాధారణ గణాంకం కాదని, ఇది తరాల మార్పును ప్రతిబింబిస్తుందని అన్నారు. వ్యవస్థ పునాదిలోనే ఎక్కువ మహిళా భాగస్వామ్యం ఉన్నప్పుడు, అది అత్యున్నత న్యాయవ్యవస్థలో కూడా త్వరలోనే ప్రతిబింబిస్తుందని అన్నారు.



## గొల్లపల్లి కళ్యాణోత్సవంలో పాల్గొన్న కెటిఆర్

రాజన్న సిరిసిల్ల: శ్రీరామనవమి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలోని హనుమాన్ ఆలయంలో సీతారామచంద్రస్వామి కల్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. సంప్రయాదబద్దంగా పండితులు కళ్యాణతో÷-వసం నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాములోరి కల్యాణోత్సవాలకు హాజరైన సందర్భంగా కేటీఆర్‌కు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు

# ఇక తెలంగాణ ఆడబిడ్డ పార్టీ



నిజామాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10గంటలకు నూతన రాజకీయ పార్టీ స్థాపించబోతున్నట్లు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అధ్వయ కన్వెన్షన్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పార్టీ ప్రకటన చేయబోతున్నట్లు చెప్పారు. అదే రోజు పార్టీ పేరు, జెండాను ప్రకటిస్తామన్నారు. శ్రీరామనవమి మంచి రోజు కాబట్టి ఇవాళ ప్రకటన చేస్తున్నట్లు చెప్పారు. యువత, మహిళలకు మా పార్టీలో మంచి స్థానం ఉంటుంది. ఇన్నాళ్లూ మగవాళ్లు ఏర్పాటు చేసిన పార్టీలను చూశారు. తెలంగాణ ఆడబిడ్డగా నేను పార్టీ పెడితే ఎలా ఉంటుందో మీరే చూస్తారని అన్నారు. ఈ మేరకు నూతన రాజకీయ పార్టీపై గతకొంతకాలంగా వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు కొత్త పార్టీని స్థాపించనున్నట్లు తెలిపారు. మేడ్చల్‌లోని మునీరాబాద్ వద్ద అద్వయ ఫంక్షన్ హాలులో జెండా ఆవిష్కరణ చేస్తామని ప్రకటించారు. ఆ సమయంలోనే పార్టీ పేరును కూడా ప్రకటించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలంతా సమయానికి చేరుకోవాలని, ప్రతి గ్రామం నుంచి తరలి రావాలని కవిత పిలుపునిచ్చారు. జయశంకర్ పేరు పెట్టుకుంటామని చెప్పారు. యువతకు, మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. ఆడబిడ్డల్లో మార్పు తేవడానికి ఒక ఆడబిడ్డగా ఈ పార్టీని పెడుతున్నానని తెలిపారు. బీసీ బిల్లు సాధించడం తమ వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. బీసీలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ రాజకీయాలను శ్రీరాముడి స్ఫూర్తితో గమనించాలని కవిత అన్నారు. 'నేను నిజామాబాద్ బిడ్డను.. నిజామాబాద్ మట్టి మంచిది.. ఇక్కడ తీసుకునే ఏ నిర్ణయమైనా సక్సెస్ అయింది' అని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు సంపూర్ణంగా సాధించలేకపోయామన్నారు. రోజూ ప్రజల అవస్థలు చూస్తున్నామని కవిత వ్యాఖ్యానించారు. కచ్చితంగా ఒక కొత్త రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఉందన్నారు. అందరూ మెచ్చేలా ఆ పార్టీ ఉండాలని అభిప్రాయపడ్డారు. సర్వోదయ తెలంగాణ రావాలని కవిత పేర్కొన్నారు. మేము ఎవ్వరికీ బీ పార్టీ కాము. మాది నంబర్ వన్ పార్టీ అవుతుంది. శ్రీరాముడి స్ఫూర్తితో, సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని పని చేస్తాం. ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. 95 శాతం తెలంగాణ ప్రాంతీయ పార్టీగా, ఇంటి పార్టీగా రాబోతోంది. ప్రజా సమస్యలపై వెంటపడి అడగాలి. ఎంపీ అర్వింద్ మతిమరుపు నాయకుడు. రైల్వే ఓవర్ బ్రిడ్జల జాప్యానికి నేనే కారణం అన్నారు. ఆయన వచ్చాక ఏం చేస్తున్నారు. అవసరమైతే ఢిల్లీలో లాబీ చేస్తా, గల్లీలో పని చేస్తా' అని కవిత స్పష్టం చేశారు.

## పారాక్వాట్ గడ్డి మందును నిషేధించండి

న్యూఢిల్లీ: పారాక్వాట్ డైక్లోరైడ్ (గడ్డి మందు)పై పూర్తి నిషేధం విధించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో డిమాండ్ చేశారు. శుక్రవారం పార్లమెంట్ జీరో అవర్‌లో ఆమె ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. ఈ రసాయనం వల్ల పర్యావరణం , మానవ ఆరోగ్యంపై పడుతున్న దుష్ప్రభావాలను వివరించారు. పారాక్వాట్ డైక్లోరైడ్ కేవలం కలుపు మొక్కలను నివారించే రసాయనం మాత్రమే కాదని, ఇది నేల, నీరు, గాలిని తీవ్రంగా కలుషితం చేస్తోందని ఎంపీ స్పష్టం చేశారు. వ్యవసాయ క్షేత్రాల్లో దీని మితిమీరిన వాడకం వల్ల భూసారం దెబ్బతినడమే కాకుండా.. భూగర్భ జలాలు కూడా విషతుల్యం అవుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇది పరోక్షంగా ఆహారపు గొలుసులోకి చేరి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోందని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ గడ్డి మందు ఆత్మహత్యలకు ప్రధాన సాధనంగా మారడం అత్యంత కీలకమైన అంశం అని అన్నారు. చిన్నపాటి మనస్పర్థలు లేదా క్షణికావేశంలో ఈ రసాయనాన్ని సేవించిన వారు ప్రాణాలు కోల్పోతున్నారని ఆమె పేర్కొన్నారు. పారాక్వాట్ సేవించిన సందర్భాల్లో మరణాల రేటు దాదాపు 100 శాతం ఉండటం అత్యంత భయానకమైన విషయం. దీనికి ఇప్పటివరకు ఎటువంటి విరుగుడు అందుబాటులో లేకపోవడం వల్ల ఆసుపత్రికి చేరినా ప్రాణాలు కాపాడటం అసాధ్యంగా మారుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ సహా తెలంగాణలోని అనేక జిల్లాల్లో పారాక్వాట్ వల్ల జరుగుతున్న ప్రాణనష్టాన్ని ఎంపీ వివరించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, పలువురు వైద్య నిపుణులు కూడా ఈ రసాయనం వల్ల కలిగే ముప్పును గుర్తించి, దీనిపై నిషేధం విధించాలని ఇప్పటికే గళమెత్తారు. ప్రజల ప్రాణాలను కాపాడటం కంటే వేరే ఏదీ ముఖ్యం కాదని, అందుకే కేంద్ర ప్రభుత్వం తక్షణమే దీని తయారీ, అమ్మకాలు , వినియోగంపై సంపూర్ణ నిషేధం విధించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రమాదకరమైన ఇటువంటి రసాయనాలకు బదులుగా పర్యావరణహితమైన, సురక్షితమైన ప్రత్యామ్నాయాలను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని.. ఈ దిశగా ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆమె కోరారు.

# భర్తను చంపి పూడ్చిపెట్టిన భార్య

**నాలుగు నెలల తరవాత బయటపడ్డ హత్య**

**పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయిన భార్య**

అనంతపురం: జిల్లాలో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. కల్యాణదుర్గం మండలంలోని పాతచెరువు గ్రామంలో ఓ భార్య తన భర్తను హత్య చేసి అతని మృతదేహాన్ని ఇంటి ముందే పాతిపెట్టిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతుడు హనుమంతుగా గుర్తించగా, నిందితురాలు అతని భార్య సుకన్యగా పోలీసులు తెలిపారు. ఈ ఘటన నాలుగు నెలల క్రితమే జరిగినప్పటికీ, తాజాగా తల్లీకూతుళ్ల మధ్య జరిగిన గొడవ కారణంగా ఈ దారుణం బయటపడింది. కుటుంబ సభ్యుల మధ్య వివాదం పెరగడంతో విషయం వెలుగులోకి వచ్చి, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని బయటకు తీసి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇదిలా ఉండగా.. నిందితురాలు సుకన్య స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయింది. ప్రాథమిక సమాచారం ప్రకారం, భర్త హనుమంతుడు అనుమానంతో తరచూ వేధించేవాడని, అందుకే అర్ధరాత్రి సమయంలో రోకలిబండతో తలపై కొట్టి హత్య చేసినట్లు సుకన్య అంగీకరించినట్లు తెలుస్తోంది. పోలీసులు ఈ కేసులో పూర్తి వివరాలను తెలుసుకొనేందుకు విచారణ కొనసాగిస్తున్నారు. భర్త హనుమంతు గొర్రెలు కాసుకుంటూ జీవనం చేసేవాడని, వీరికి ఒక కొడుకు సందీప్, ఒక కూతురు అమృత సంతానం ఉన్నారని భార్య తెలిపింది. సుకన్యకు ఎవరితోనో అక్రమ సంబంధం ఉందని, అందువల్ల భార్యాభర్తల మధ్య తరచుగా గొడవలు జరిగేవని సమాచారం. కొడుకు కూడా గొర్రెలు కాస్తుంటాడు. కూతురు కళ్యాణదుర్గం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో

ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నది. వీరి తండ్రిని చంపిన విషయం బయట ఎక్కడైనా చెబితే నిన్ను కూడా చంపుతానని సుకన్య తన కూతురును బెదిరించింది. అయితే ఈ అమ్మాయి తన తాతగారి ఊరు అనిమిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లడంతో, హత్య చేసిన విషయం అక్కడ చెబుతుందేమోనని నేడు కళ్యాణదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్ కు వచ్చి సుకన్య నా భర్తను చంపి పూడ్చిపెట్టినానని చెప్పి పోలీస్ స్టేషన్ లో లొంగిపోయింది.

## సిబిఐలో ఉద్యోగమంటూ టోకరా

**మహిళను మోసం చేసి 55లక్షలు లాగిన దంపతులు**

అన్నమయ్య:కిలాడీ దంపతుల మాయ మాటలు నమ్మి ఓ వివాహిత తీవ్రంగా నష్టపోయింది. ఆ దంపతులు సీబీఐలో ఉద్యోగం ఇప్పిస్తామంటూ వివాహితనుంచి ఏకంగా 55 లక్షల రూపాయలు దోచేశారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో వారి మోసం బయటపడింది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. అన్నమయ్య జిల్లా, పుంగనూరు మండలం వనమలదిన్నెకు చెందిన లావణ్య అనే వివాహితకు కొన్ని నెలల క్రితం పుంగనూరు ప్రభుత్వ ఆస్పత్రిలో హేమప్రద అనే మహిళతో పరిచయం అయింది. కొద్దిరోజుల తర్వాత హేమప్రద తన భర్త అశోక్‌ను సీబీఐ అధికారి అంటూ లావణ్యకు పరిచయం చేసింది. ఈ నేపథ్యంలో అశోక్, హేమప్రదలు సీబీఐలో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారు. లావణ్య వద్దనుంచి 10 లక్షల రూపాయల నగదు, 42 లక్షల రూపాయల చెక్కులు తీసుకున్నారు. నెలలు గడుస్తున్నా ఉద్యోగం రాకపోవటంతో తాను మోసపోయానని లావణ్య గుర్తించింది. భార్యాభర్తలపై పుంగనూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం గాలిస్తున్నారు.

# పల్లె సీమల్లో భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు

**రాయచోటి, మార్చి 27: (ఉదయం ప్రతినిధి)**

పల్లె సీమల్లో శ్రీరామనమే వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు శుక్రవారం శ్రీరామనవమి పండుగ సందర్భముగా రామాలయాలన్నీ కితకి భక్తులతో కిటకిటలాడాయి ఉదయం వేళ నుంచి శ్రీరామునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు రామాలయాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు అన్నమయ్య జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వాయల్పాడు కోదండరామ ఆలయము మదనపల్లె సొసైటీ కాలనీ రామాలయము మట్టి పెద్దూరులోని రామాలయము సంబేపల్లిలో దేవపట్ల నడిమి రాజు వారి పల్లి ఎగు రాజు వారి పల్లి దిగువరాజు వారి పల్లెల్లో రామాలయాలలో కోలాహలంగా శ్రీరామనమ వేడుకలను నిర్వహించారు అన్ని ఆలయాల్లో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కళ్యాణ ఘట్టంలో పాల్గొని తరించారు ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది శ్రీరామనమ్మ వేడుకలు అన్నమయ్య జిల్లాలో కోలాహలంగానూ సంబరంగాను జరిగాయి ముఖ్యంగా అటు ప్రభుత్వము ఇటు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో మారుమూల పల్లెల్లో సైతం రామాలయాలను నిర్మించారు అధిక సంఖ్యలో రామాలయాలు ప్రారంభమయ్యాయి దీంతో మొదటిసారి శ్రీరామనవ వేడుకలు రావడంతో ఆ గ్రామాలలో పెద్ద ఎత్తున శ్రీరామ నామమే పండుగను జరుపుకున్నారు ఉదయం నుంచే పూజలు అభిషేకాలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు పానకము వడపప్పు ప్రసాదమును వితరణ చేశారు సాయంత్రం కోలాటాలు చెక్కభజనలతో రామనామ సంకీర్తనలను ఆలపించారు పలు ఆలయాలలో అన్నమయ్య కీర్తనలను హరికథలను ధర్మ ప్రచార పరిషత్ కళాకారులచే నిర్వహించారు.శ్రీరాముని కరుణాకటాక్షాలతో సుపరిపాలన అందిస్తున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె



రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని రాయచోటి నియోజకవర్గం లోని పలు రామాలయాలలో సందర్శించి శ్రీరామునికి ప్రత్యేక పూజలు చేసి పట్టు వస్త్రాలను సమర్పించారు. శ్రీరాముని చల్లని చూపుతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సంక్షేమము అభివృద్ధి అందిస్తూ రాష్ట్రంలో సుభిక్షణ పాలన సాగిస్తున్నారని కొనియాడారు.శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన ఉ క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులతోలి కలిసి భక్తి శ్రద్ధలత బయలుదేరారు.ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం తమకు ఆనందదాయకమని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారుశ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాయచోటి పట్టణంలోనే ఎన్జీవో కాలనీలో వెలసిన కోదండ రామాలయం నందు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా,యువజన ఉ క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిమరియు వారి సతీమణి హరితమ్మ కుమారుడు నిశ్చల్ నాగిరెడ్డిఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం తమకు ఆనందదాయకమని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ సీతారాముల ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.శుక్రవారం మండలంలోని బోరెడ్డిగారిపల్లి లో మంత్రి స్వగృహం నందు జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులు ప్రజలతో ప్రజా దర్బార్ నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రజల సమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజలకు అందుబాటులో ఉండి,సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా పలువురు కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కొంతమంది అధికారులు ప్రజలు దుశ్శాలువ పుష్పగుచ్ఛములతో మంత్రి సత్కరించినారు.సాయంత్రం పట్టణంలోనే సాయి ఇంజనీరింగ్ కళాశాల నందు జరిగిన భవ్య హెల్త్ సర్వీసెస్ వారి 104 మొబైల్ మెడికల్ యూనిట్ ఉద్యోగస్తుల ఆహ్వానం మేరకు మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుమారుడు టిడిపి యువ నాయకుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి.ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనే జట్లకు, ప్లేయర్స్ కు శుభాకాంక్షలు

తెలియజేశారు.రాయచోటిలోని శ్రీరామునికి పట్టు వస్త్రాలను సమర్పిస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి దంపతులు.

## శ్రీ మద్దిమాను కురపు స్వామి ఆలయ అభివృద్ధికి మూడు కోట్ల నిధులు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వం



**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల**

మన బద్వేల్ ప్రజల ఆరాధ్య దైవం, కోరిన కోర్కెలు తీర్చే కల్పవృక్షం శ్రీ మద్దిమాను గురప్ప స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 3 కోట్ల భారీ నిధులను మంజూరు చేసిన కూటమి ప్రభుత్వానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి రితేష్ రెడ్డి గారు బద్వేల్ ఆధ్యాత్మిక అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు దేవదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.మద్దిమాను గురప్ప స్వామి వారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఇంచార్జిరితేజ రెడ్డి గారు ఆలయ చైర్మన్ నాగిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి గారు కా తెలుగుదేశం నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## ...తుంగభద్ర నదిలో స్నానాలకు వెళ్లి నలుగురు మృతి చెందడం బాధాకరం... ఎంపీ బస్తిపాటి నాగరాజు

కోసిగి మండలం కందుకూరు గ్రామ సమీపంలోని తుంగభద్ర నదిలో స్నానాలకు వెళ్లి నలుగురు కర్ణాటక వాసులు మృతి చెందడం పై ఎంపీ బస్తిపాటి నాగరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు...ఘటనకు సంబందించి అధికారులతో మాట్లాలాడి వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన, మృతదేహాలను త్వరగా వారి స్వస్థలాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని అదేశించారు..ఇక బంధువుల పెళ్ళికి వచ్చి నీటిలో మునిగి నలుగురు మరణించడం బాధాకరమని విచారం వ్యక్తం చేసిన ఎంపీ, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు...



## బేతంచర్ల లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



బేతంచెర్ల పట్టణంలోని బుగ్గానపల్లి రహదారిలో ఉన్న పలక చింతమాను ఆంజనేయస్వామి ఆలయంలో, కొలుముల పల్లె రహదారిలో వెలసిన గాడు బావి ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరామ నవమిని పురస్కరించుకొని శ్రీరాముని కళ్యాణాన్ని సీతాదేవితో వేద పండితుల నడుమ వేద పండితులు వేదమంత్రాలతో కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చూడటానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. భక్తులకు ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## చల్లగిరిగేల పుణ్యక్షేత్రం: ఒక ఆధ్యాత్మిక శిఖరం.

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల**



కడప గడ్డకు కీర్తి పతాకం – పోరుమామిళ్లకు మణిమకుటం ఆధ్యాత్మికతకు నిలువుటద్దం – అపూర్వ శిల్పకళా వైభవంజనమేజయుని సంకల్ప బలమై.. 11వ శతాబ్ది నిర్మాణ కౌశలమై..చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిన చారిత్రక నేపథ్యం ఈ క్షేత్రం!అజరామరమై వెలుగుతున్న అద్భుత ఆధ్యాత్మిక నిలయం..చలువలు కురిసే 'చల్లగిరి'పై కొలువైన పుణ్యధామం. రమ్య వన ఫలపుష్పశోభితం.. సీతమ్మ దివ్యమంగళ రూపం!సుదర్శన చక్రధారియై, పద్మాసనస్థుడై..యోగముద్రలో వెలిగే శ్రీరాముని విలక్షణ రూపం!కోరిన కోర్కెలు తీర్చే కల్పవృక్షం..దక్షిణాభిముఖుడై కొలువైన'శ్రీ పట్టాభిరాముని' దివ్య తేజం!చేత ధనుస్సు ధరించి.. భక్తుల రక్షణ వలయమై నిలిచిన లక్ష్మణమూర్తి!హస్తాన తాళపత్ర గ్రంథాలను బూని..విద్యుచ్ఛక్తికి, జ్ఞానానికి ప్రతీకగా నిలిచిన ఆంజనేయ స్వామి!సమస్త జనులకు రక్షగా నిలిచే ఈ క్షేత్రం.. భక్తికి పరాకాష్ట! బొల్లు రామమోహన్, రచయిత, పోరుమామిళ్ల

## సోషల్ ఆడిట్ బహిరంగ సమావేశం

**హోళగుంద ఉదయంన్యూస్**

మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నేడు సోషల్ ఆడిట్ బహిరంగ సమావేశం నిర్వహించబడుతుందని 17 గ్రామపంచాయతీ పరిధిలో పనులు నిర్వహించిన 2024,2025 సంవత్సరం గాను సోషల్ ఆడిటో హౌసింగ్ పనులు జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పనులు పంచాయతీరాజ్ లో పనులు పై సోషల్ ఆడిట్ బహిరంగ సమావేశం ఉన్నట్టు ఏపీఓ తిమ్మారెడ్డి తెలిపారు

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం







కనులకు శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామలక్ష్మణ స్వామి దేవాలయం శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం స్వస్తి శ్రీ పరాభవ నామ సంవత్సరం శ్రీ రామనవమి పండుగ సందర్భంగా నంద్యాల జిల్లా కొత్తపల్లె మండలం కొత్తపల్లె గ్రామంలో వెలసియున్న శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి ఆలయంలో పూజ కార్యక్రమాలు శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి వారికి అభిషేక పూజలు కుంకుమార్చన ఆకు తదితర పూజ కార్యక్రమాలు ఉదయం 10.45 గంటలకు స్వామివారి ఉత్సవం కళ్యాణ మహోత్సవం గ్రామ పురోహితులు యాదవేని లక్ష్మీ నరసయ్య శర్మ గ్రామ పెద్దల సమక్షంలో కనుల పండుగ జరిగింది.అనంతరం మధ్యాహ్నం 01గంట సమయంలో భోజన కార్యక్రమం జరుగును. గ్రామంలో వెలసియున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో 2015 నూతన ఆలయంగా శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం కట్టించడం జరిగింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలకు కన్నుల పండుగగా కళ్యాణ మహోత్సవం అలాగే ఈ సంవత్సరం కూడా గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు మహిళలు పిల్లలు ఆలయ యూత్ సభ్యులు అంగరంగ వైభవంగా శ్రీ రామనవమి పండుగ రోజున ఉదయం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయ స్వామి వారికి ఆకు పూజ కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు జరుపబడును. అనంతరం 12:00గంటలకు సమయానికి శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల ఉత్సవమూర్తులకు గ్రామ పెద్దల సమక్షంలో గ్రామ పురోహితులు యాదవేని లక్ష్మీ నరసయ్య శర్మ ఆలయ అర్చకులు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం మంగళవాయిద్యాల నడుమ కన్నుల కన్నుల పండుగ జరుగుతుంది. అనంతరం మధ్యాహ్నం 01గంట సమయానికి రామాలయం గుడి నందు భోజనం కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేశారు. అనంతరం శ్రీ సీతారామ లక్ష్మణస్వామి ఆలయంలో ఉన్న ఉత్సవమూర్తులు విగ్రహాలు, శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో ఉన్న ఉత్సవమూర్తులు విగ్రహాలు సాయంత్రం 5 గంటల సమయానికి శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి ఉత్సవ విగ్రహాలను టాక్టర్లు కూర్చోబెట్టి గ్రామ నలుమూలల మంగళ వాయిద్యాలు

నడుమ గ్రామ పెద్దల సమక్షంలో ఆలయం యూత్ సభ్యులు గ్రామం పెద్దలు గ్రామ పెద్దలు అందరూ కలిసి స్వామి వారి ఊరేగింపులో స్వామి అమ్మవార్లకు కాయ కర్పూరం సమర్పించి గ్రామంలోని ప్రజలందరూ కలిసి శ్రీరామ జయ శ్రీరామ జయ జయ రామ అంటూ శ్లోకాలు పలుకుతూ గ్రామంలో నలుమూలన ఊరేగింపుగా తిరిగి జయప్రదం చేశారు.

## గురప్ప స్వామి ఆలయ అభిరుద్ధి కి సహకరించిన దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారి కి ధన్యవాదాలు – పోరుమామిళ్ల మండల బీజేపీ అధ్యక్షుడు నాగేంద్ర



**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల**

పోరుమామిళ్ల మండలం గురప్ప గారి పల్లి లో వెలిసిన లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం, కోరిన కోర్కెలు తీర్చే కల్పవృక్షం శ్రీ మద్దిమాను గురప్ప స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 3 కోట్ల భారీ నిధులను మంజూరు చేసిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ,ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , దేవాదాయ శాఖా మినిస్టర్ శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి , బద్వేల్ మాజీ మ్మెల్యే శ్రీమతి విజయమ్మ మేడం , టీడీపీ ఇంచార్జి శ్రీ రితేష్ రెడ్డి గారికి ,కూటమి ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు. మద్దిమాను గురప్ప స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను.



అవుకు మండలం లోని కంబగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు రావలసిందిగా మంత్రి జనార్దన్ రెడ్డికి ఆహ్వాన పత్రం అందజేస్తున్న కార్యనిర్వాహణాధికారి రామకృష్ణ తదితరులు

## ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు.

**హోళగుంద ఉదయం న్యూస్:**

మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక శ్రీరామ్ నగర్ క్యాంపు



నందు శ్రీ రామ దేవాలయంలో శ్రీ రామ నవమి వేడుకలను భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఇందులో భాగంగా స్వామివారి సన్నిధిని పచ్చని పందిరి వేసి,విద్యుత్ దీపాలతో విశేషంగా శోభాయమానంగా అలంకరించారు.అనంతరం శ్రీ సీతారాముల కల్యాణాన్ని మేళతాలతో,డప్పు వాయిద్యల నడుమ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ మనిషి జీవితంలో ఎన్నో రకాల బంధాలు కలిగి ఉంటారు.తల్లి,తండ్రి, అన్న,తమ్ముడు,భార్య అనే రకరకాల బంధాలతో తాను ఆచరించాల్సిన నియమ నిబంధనలతో ఎలా జీవించాలనే మార్గాన్ని చూపి లోకానికి ఆదర్శప్రాయులు అయ్యారు శ్రీ సీతారాముల అన్ని రామాయణం మనకు తెలియజేస్తుందన్నారు.అట్టి శ్రీ సీతా రాముల కల్యాణాన్ని ప్రతి ఒక్కరూ కన్నుల పండుగగా జరుపుకుంటూ వారిని ఆరాధించడం జరుగుతుందన్నారు.అలాగే శ్రీరామ నవమి వేడుకలు చుట్టూ పక్క గ్రామాలైన మర్లమాడికి,హోన్నూరు క్యాంప్,గెజ్జెహళ్లి, హెబ్బటం,వందవాగలి, లింగంపల్లి తదితర గ్రామాల్లో కూడా శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అదేవిధంగా శ్రీ రామ్ నగర్ క్యాంపు శ్రీ రాముని భక్తుల ఆధ్వర్యంలో ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.మరియు సులువాయి గ్రామంలో శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి రథోత్సవం రమణీయంగా సాగింది.

# కార్పెంటర్ దినోత్సవ సందర్భం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ పట్టణంలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద శుక్రవారం కార్పెంటర్ దినోత్సవ సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహ కార్పెంటర్ సంఘం ఆధ్వర్యంలో కార్పెంటర్ డే అధ్యక్షుడు విజయకుమార్ ఆధ్వర్యంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాకు ఎలాంటి పథకాలు రాలేదని ఈ ప్రభుత్వములైన మాకు ప్రభుత్వ పథకాలు మరియు కార్పెంటర్ కిట్లను మరియు సబ్సిడీ లోన్లను ఇవ్వాలని వారు కోరారు. అనంతరం ఉచిత మధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు,గేజీ భాష,, రవి కుమార్ ఆచారి, సభ్యులు ఖాదర్, మహబూబ్ పీరా, పడకండ్ల గోపాలు, గోపాలచారి తదితరులు పాల్గొన్నారు.

## మెగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



మెగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలు శుక్రవారం రోజున ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రతాప్ థియేటర్ నందు అత్యంత వైభవంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్ మరియు, నియోజకవర్గ జనసేన పార్టీ రాయలసీమ జోన్ కమిటీ సభ్యులు మాబు హుస్సేన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అభిమానులు భారీగా పాల్గొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు జాకీర్ మాట్లాడుతూ రామ్ చరణ్ తన అద్భుతమైన నటనతో తెలుగు సినిమా కీర్తిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారు. ఆర్.ఆర్.ఆర్ చిత్రంతో ఆయన గ్లోబల్ స్టార్‌గా ఎదిగి తెలుగు వారికి గర్వకారణంగా నిలిచారు. కేవలం వెండితెరపైనే కాకుండా, నిజజీవితంలోనూ చిరంజీవి, పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని తెలిపారు.

# మధ్యాహ్న భోజన పథకంపై గరికపాటి వాఖ్యలు సిగ్గుచేటు.

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



పిల్లలకు క్షమాపణలు చెప్పాలి. గర్వమున కళ్ళు గానక తిరుగువాడు గోతిలో పడుట తథ్యము"గరికపాటి నరసింహారావు పేద పిల్లలకు అందించే మధ్యాహ్నభోజన పథకంపై అహంకారపు అక్కసు వెళ్ళగక్కడాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆళ్లగడ్డ మండల్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆళ్లగడ్డ మండల్ కార్యదర్శి లతీఫ్ మాట్లాడుతూ వాఖ్యలను వెనక్కి తీసుకుని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రవచనాల పేరుతో పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం అమానవీయం. పిల్లలు కేవలం కోడిగుడ్డు కోసమే బడికి వస్తున్నారని, చదువు "మిధ్య" అయిపోయిందని అనడం పేద విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే. మధ్యాహ్న భోజనం పిల్లలు బడికి వచ్చేందుకు, డ్రాపౌట్ తగ్గేందుకు దోహదపడిందని అనేక అంతర్జాతీయ అధ్యయనాలు చెబుతున్నాయి. విద్యార్థులను "శోభనం పెళ్లికొడుకు"తో పోల్చడం విద్యార్థి లోకాన్ని కించపరచడం. భారతదేశంలో 84% మంది తల్లులు, పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. కోడిగుడ్డును దానిని "గాడిద గుడ్డు" అని సంబోధించడం ఆకలిని కించపరచడం. విద్యార్థులకు భోజనం, పుస్తకాలు, యూనిఫాం అందించడం ప్రభుత్వ బాధ్యత. దానిని "బిచ్చం" అని పిలవడం సిగ్గుచేటు. గరికపాటి వ్యాఖ్యలు కనీస "విజ్ఞత లేనివి". ఏనాడయిన కార్పోరేట్లకు ఇచ్చే లక్షల కోట్ల రాయితీల గురించి మాట్లాడని గరికపాటు పేద పిల్లలకు అందించే భోజనంపై విషం కక్కటం దుర్మార్గం. గరికపాటి వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలి. పిల్లలను అవమానించిన గిరికపాటి నరసింహారవు క్షమాపణలు చెప్పాలి. ధన్యవాదములతో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), ఆళ్లగడ్డ మండల్ కమిటీ.

## కొలిమిగుండ్ల ఆర్టీసీ బస్టాండ్ లో చలివేంద్రం ప్రారంభం...

**కొలిమిగుండ్ల మార్చి 27 (ఉదయం న్యూస్):**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక బస్టాండులో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గారి సూచనల మేరకు టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి సహాయ సహకారాలతో ఆర్టీసీ అధికారుల అభ్యర్థనల మేరకు ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సూపర్డెంట్ వెంకటన్న ఘనంగా ప్రారంభించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద కూడా శుక్రవారం నూతనంగా ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని స్థానిక టిడిపి నాయకులు ఘనంగా ప్రారంభించారు. వేసవికాలంలో ప్రయాణికులు మరియు ప్రజల దాహార్తిని తీర్చడానికి ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు లోకేపల్లి మధు ప్రసాద్ రెడ్డి తెలిపారు. శ్రీరామనవమి పండగ సందర్భంగా ప్రయాణికులకు మరియు గ్రామ ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినట్లు స్థానిక టిడిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలోలోకేపల్లి మధు ప్రసాద్ రెడ్డి, గూలి రామచంద్రారెడ్డి, రవికుమార్, ఉలవల ప్రసాద్, చంద్ర, నాగేశ్వరరావు, నరసింహుడు, దస్తగిరి ఇంకా తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా సీతారాముల కళ్యాణ, రథోత్సవ వేడుకలు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మండల కేంద్రమైన తుగ్గలి నందు శ్రీరామనవమి వేడుకల సందర్భంగా శుక్రవారం రోజున నిర్వహించిన సీతారాముల కళ్యాణం నేత్రపర్వంగా జరిగింది.శ్రీ రామనవమి రోజున ముందుగా ఉదయం 9 గంటలకు ఎం.ప్రతాప రెడ్డి స్వగృహం నుండి కలశాన్ని తీసుకుని వచ్చి సీతారాముల దేవాలయం నందు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఉదయం 11 గంటలకు ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర ఇంటి నుండి సీతారాములకు తలంబ్రాల బియ్యం తీసుకొని వచ్చి తుగ్గలి నాగేంద్ర, వరలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.తుగ్గలి నందు నిర్వహిస్తున్న సీతారాముల కళ్యాణం మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శామ్ బాబు హాజరై సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలలో పాల్గొన్నారు.అనంతరం సీతారాముల దేవాలయం నందు ప్రత్యేక పూజలను నిర్వహించారు.శ్రీరామనవమి వేడుకల సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు హాజరు కావడంతో సందడి వాతావరణం ఏర్పడింది.పత్తికొండ నియోజకవర్గ బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి ఆహ్వానం మేరకు శ్రీరామనవమి సందర్భంగా వివిధ నియోజకవర్గాల నుండి,జిల్లా నుండి బిజెపి నాయకులు హాజరయ్యారు.అనంతరం సాయంత్రం 4 గంటలకు వీఆర్వో కిష్టారెడ్డి నివాసం నందు కుంభోత్సవం కార్యక్రమం అనంతరం సాయంకాలం 5 గంటలకు ఉప్పర చిన్న రంగన్న ఇంటి నుండి గొలుసులను తీసుకుని వచ్చి గ్రామ సర్పంచ్ రవి ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా రథోత్సవ వేడుకలను నిర్వహించారు.శ్రీరామనవమి వేడుకలకు భక్తాదులందరూ పెద్ద ఎత్తున హాజరై కళ్యాణ రథోత్సవ వేడుకలను తిలకించారు.

# భద్రాచలంలో ఆద్యంతం వైభవోపేతంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుక

**భద్రాచలం ప్రతినిధి, ఉదయం న్యూస్: వడ్డేపల్లి హనుమంతు**



సీఎం 351 కోట్లతో తొలిదశ దేవాలయ పునరాభివృద్ధి పనులు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి ఆలయ పునరాభివృద్ధి భూమిపూజలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ వేడుక ఆద్యంతం వైభవోపేతంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆధ్యాత్మిక వైభవాన్ని చాటిచెప్పేలా, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానాన్నిదక్షిణఅయోధ్యగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా ముందుగా భద్రాచలం దేవాలయ అభివృద్ధి మాస్టర్ ప్లాన్ లో భాగంగా రూ. 351 కోట్లతో చేపట్టనున్న తొలిదశ అభివృద్ధి పనులకు, గోదావరి పుష్కర ఘాట్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమిపూజ చేశారు. ఈ భూమిపూజలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ,వాకిటి శ్రీహరి తో కలిసి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. 2027లోరానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భద్రాచలం పునరాభివృద్ధి ప్రాజెక్టును ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. రూ.568 కోట్లతో మూడు దశల్లో అభివృద్ధి పనులు చేస్తుందన్నారు. రెండో దశలో రూ.108 కోట్ల నిధులను వెచ్చిస్తుందని తెలియజేశారు. దక్షిణ అయోధ్యగా, ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా భద్రచలాన్ని తీర్చిదిద్దాలని ప్రజాప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. శ్రీ సీతారామచంద్రులవారి ఆశీస్సులతో ఆలయాభివృద్ధి పనులు సజావుగా జరగాలని, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా విలసిల్లాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వేం. నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకటేశ్వర రావు, పాయం వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బేక్కెం నేల బిల్కలో ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవం

**స్వామివారికి పట్టువస్త్రాల సమర్పించిన బొందిలి భార్గవి ధారసింగ్ దంపతులు**

**వనపర్తి ఉదయం న్యూస్**

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని బేక్కెం గ్రామం (నేల బిల్క్) లో చారిత్రాత్మక పుణ్యక్షేత్రం అని పిలువబడే శ్రీరాములవారి టెంపుల్ లో శ్రీరామనవమి వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి లోక కళ్యాణోత్సవంలో బేక్కెం గ్రామ సర్పంచ్ కమలబాయి కమల సింగ్ ఆధ్వర్యంలో ఈ మహోత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ధారాసింగ్ దంపతులు పాల్గొన్నారు స్వామివారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలను సమర్పించారు అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు వేద మంత్రోచ్ఛరణలు మంగళ వాయిద్యాల మధ్య అర్చకులు సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడుకలను గ్రామస్తులు మహిళలు పిల్లలు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు భోజనాలు స్వీకరించడం జరిగిందిఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ధారసింగ్‌కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది...

## అంగరంగ వైభవంగా సీతా రాముల కళ్యాణం



**ఉదయం న్యూస్ మార్చి 27 సి.బెళగల్**

మండల పరిధిలోని బురాన్ దొడ్డి గ్రామంలో శుక్రవారం శ్రీరామ నవమి సందర్భంగా సీతా రాముల కళ్యాణం ఆలయ ధర్మకర్త సీతారామి రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమం మేళతాళాలతో డప్పు వాయిద్యాల నడుమ వధువు సీతాదేవి తరపు బంధువులుగా లక్ష్మి మదన్ గోపాల్ దంపతులు, వరుడు రాముడు తరపు బంధువులుగా గౌతమి తేజస్ నాయుడు దంపతులు కలిసి రామాలయంలో సీతారాముల కళ్యాణం ఘనంగా జరిపించారు. ఈ సీతారామ కళ్యాణ వేడుకలకు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భజన బృందం,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని, అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం రామాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ధర్మ స్వరూపుడు శ్రీరాముడు

**ఉదయం న్యూస్:-**



శ్రీరాముని రూపాన్ని మహర్షులు వర్ణించారు ఎవరిలో యోగులు జ్ఞానుల నిరంతరం శ్రమిస్తూ ఉంటారు ఆయనే శ్రీరామచంద్రుడు శంఖం లాంటి అందమైన కంఠం సుందరమైన దృఢమైన దవడలు విశాలమైన చాతి కలిగిన వాడు చక్కటి శిరస్సు వెడల్పైన నుదురు విశాలమైన నేత్రాలు ఒక్కటేమిటి శరీర అవయాలని సరైన నిష్పత్తిలో పొందికగా ఆ మరి శుభప్రదమైన సాముద్రిక లక్షణాలన్నీ పుష్కలంగా కలిగిన శ్రీరాముడు నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్టుకూరు గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలకు శ్రీ ఉమా భ్రమరాంబ దేవాలయము ముస్తాబు చేశారు సీతారామ ఉత్సవ విగ్రహాలను కళ్యాణ వేదిక వద్దకు మంగళ వాయిద్యాలు వేదమంత్రోచరణల మధ్య గోరంట్ల నరేంద్ర శెట్టి దంపతులు తీసుకొని వచ్చారు ఈ వేదికపై వేద పండితులు జంధ్యాల సురేష్ శర్మ మరియు వంగాల జనార్దన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు అనంతరం వేద పండితులు జంధ్యాల సురేష్ శర్మ వేదమంత్రోచరణాల మధ్య సీతారాముల కళ్యాణమును ఘనంగా నిర్వహించాడు సీతారాముల కళ్యాణం ను తిలకించడానికి వందలాది మంది భక్తులు తరలివచ్చి కళ్యాణ తలంబ్రాలను అందుకొని సీతారాములపై అక్షింతలు వేశారు సీతారాముల కళ్యాణం తిలకించడానికి వచ్చిన భక్తులకు గ్రామ ప్రజలకు అన్నప్రసాదం కొనసాగించారు ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ సేవా సమితి కార్యకర్తలు కార్యకర్తలు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ స్వామికి సేవ చేసే భాగ్యంతో తమ జన్మ ధన్యమైందన్నారు

## కోహెడలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు: రాములోరి కళ్యాణ వైభోగం

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కోహెడ గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా వేలాది మంది భక్తజనుల రామనామస్మరణ కళ్యాణం జరిగింది.

జగద్రక్షకుడు అఖిలండాకోటి బ్రహ్మాండ నాయకుడు అర్థ జన రక్షకుడు భక్తజన పోషకుడు శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం అభిజిత్ కర్కాటక లగ్న పుష్కరంశ ముహూర్తంలో వైదిక నిర్వాహకులు బ్రహ్మశ్రీ డాక్టర్. కోహెడ ప్రసాదరావు శర్మ సారథ్యంలోని, బ్రహ్మణోత్తముల మంత్రోర్చనల నడుమ కనుల పండుగగా జరిగింది. అనంతరం భక్తులకు అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కోహెడ గ్రామ సర్పంచ్ బందెల సుజాత, వివిధ పార్టీల నాయకులు గ్రామ మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## శ్రీరామా నవమి దేశానికి ఐక్యత, ధర్మబలం అందించాలని ప్రతి పౌరుడు సుఖశాంతులోషాలతో ఉండేవిధంగా శ్రీ రాముణ్ణి ఆశీస్సులు ఉండాలి

**వనపర్తి ఉదయం న్యూస్**



శ్రీరామ నవమి సందర్భంగా ఈరోజు పలు ఆలయాలలో నిర్వహిస్తున్న సీతారాముల కళ్యాణ మహోత్సవాలలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వనపర్తి పట్టణంలో గల సాయి నగర్ కాలనీలో( రామాలయం ) ఉన్న శ్రీ శ్రీ శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయంలో అలాగే పట్టణంలో, మర్రికుంట, లక్ష్మీ నరసింహ కాలనిలో, కే డి అర్ నగర్ లో, రాజానగరం లో, నాగవరంలో, 24 వార్డు పీర్ల గుట్టలో, 23వ వార్డులో, బాలానగర్(రామ్ నగర్) లో, గాంధీనగర్ ప్యాటగడ్డ రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్నికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి భక్తులతో ముచ్చటించి అన్న ప్రసాద స్వీకరించారు ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, నీలస్వామి, గులాం ఖాదర్, విష్ణు సాగర్, ప్రేమ్ నాథ్ రెడ్డి, కౌన్సిలర్ స్పీకర్ చింటూ, స్వాతి హరిబాబు, 24వ వార్డు కౌన్సిలర్ శిరీష రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ నందిమల్ల శారద,విజయ్ నిర్మలమ్మ, నాగన్న యాదవ్,స్టార్ రహీం, దీ=ూ సోషల్ మీడియా అధ్యక్షులు సునీల్ వాల్మీకి, గౌడ నాయక్, చిట్యాల రాము, కుమ్మరి యాదమ్మ సత్యం, రమేష్ నాయక్, బాలరాజు, ఆరిఫ్, పాషా, సుధాకర్, వెంకటేశ్వర్ గౌడ్, పెద్దముకుల రవి, కరుణాకర్, వెంకట్ స్వామి, భాను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# సమృద్ధిగా వర్షాలు పడాలి పంటలు పండాలి: ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి

**వేములవాడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు వేములవాడలో అందజేత.

శ్రీ సీతారాముల ఆశీస్సులతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు పడాలి, పంటలు పండాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. శ్రీ రామ నవమి సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న శివార్చన స్టేజి వద్ద శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమర్పించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించామని తెలిపారు. శ్రీ సీతారాముల ఆశీస్సులతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలన్నారు.

వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం: ప్రభుత్వ విప్

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న శివార్చన స్టేజీ వద్ద శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.

శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆయన మాట్లాడుతూ. వేములవాడలో శ్రీ సీతారాముల కల్యాణం సంప్రదాయంగా వస్తుందని వివరించారు. కల్యాణానికి 50వేల భక్తులు వస్తారనే అంచనా మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. పందిళ్లు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయించామని పేర్కొన్నారు. నూతన వేదిక వద్ద శ్రీ శివ, శ్రీ సీతారాముల కల్యాణం వేడుకలు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు అవుతున్నాయని వివరించారు. శ్రీ సీతారాముల ఆశీస్సులు రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.

# భారతీయ సంస్కృతిలో రామాయణం విశిష్టమైంది: గవర్నర్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణ భారతీయ సంస్కృతిలో రామాయణం విశిష్టమైనదని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. హైదరాబాద్ సీతారాంబాగ్‌లోని ఆలయంలో నిర్వహించిన శ్రీరాముడి కల్యాణోత్సవానికి గవర్నర్ సతీసమేతంగా పాల్గొని పూజలు చేశారు. రాముడు ఆదర్శ పుత్రుడు, ఆదర్శ భర్త..ఆదర్శ పురుషుడు అని అన్నారు. అనంతరం శ్రీరామ శోభాయాత్రను ప్రారంభించారు.

# కనుల వైభోగమే శ్రీ సీతారాముల కళ్యాణం

**అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకలు**



కౌతాళం ఉదయం న్యూస్ :::కనుల వైభవంగా అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ కళ్యాణం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేళా తాళాలు పండితుల వేద మంత్రాలు ఒక్కటైనా శ్రీ సీతారాముల కళ్యాణం చూడముచ్చట కనులవిందుగా జరిగింది. శ్రీరామనవమి సందర్భంగా రాజనగర్ క్యాంపులో అంగరంగ వైభవంగా శ్రీరాముని ఆలయంలో పూల అలంకరణ విద్యుత్ దీపాలతో కనువిందు చేశాయి. శ్రీ సీతారాముల కళ్యాణం చూడటానికి చుట్టుపక్కల గ్రామ ప్రజలు తరలివచ్చారు. కళ్యాణ వేదికలో బాపిరాజు వారి సతీమణి జాహ్నవి దంపతులుగా కూర్చున్నారు. వారి ఆధ్వర్యంలో వేద పండితులు చేతులు మీదుగా శ్రీ సీతారాముని కళ్యాణం నిర్వహించారు. నైవేద్య టెంకాయలు కొట్టి పూజలు నిర్వహించి ముక్కులు తీర్చుకున్నారు. పలువురు రాజకీయ నాయకులు శ్రీరాముని ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం తిలకించి మొక్కలు చెల్లించుకున్నారు. గ్రామ పెద్దలు భక్తులు కు అన్నదాన వసతి కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు నాయకులకు పలా ప్రసాదములు అందించారు.

# రజత కాంతుల్లో మెరిసిపోతున్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవ శోభ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**





కడప జిల్లా ఒంటిమిట్టలోని పవిత్రక్షేత్రమైన శ్రీ కోదండరామస్వామి ఆలయంలో జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల హృదయాలను పరవశింపజేసేలా టిటిడి అత్యంత వైభవంగా విద్యుత్ అలంకరణలను చేపట్టింది. వెన్నెలను తలపించే వెలుగుల మధ్య ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక ఆనందాన్ని ప్రసరింపజేస్తూ భక్తులకు దివ్యానుభూతిని అందిస్తున్నాయి.ఒంటిమిట్ట ఆలయం లోపల మరియు వెలుపల ప్రాంతాలు, పరిసర ప్రాంతాలు, టిటిడి భవనం, వాహన మండపం, ఆలయం ముందు గార్డెన్, ప్రధాన కూడళ్లు, అలాగే ఒంటిమిట్ట నుండి మాధవవరం వరకు మార్గమంతా విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. నాలుగు మాడ వీధులు, పుష్కరిణి, పార్కింగ్ ప్రాంతం, ఒంటిమిట్ట పరిసర ప్రాంతాలు, కల్యాణ వేదిక తదితర ప్రాంతాలు రాత్రివేళల్లో రజత కాంతులతో మెరిసిపోతూ బ్రహ్మోత్సవాలకు అపూర్వమైన శోభను చేకూర్చుతున్నాయి.బ్రహ్మోత్సవాల సందర్భంగా 30కి పైగా దేవతామూర్తుల పెద్ద బొమ్మలు, 70కు పైగా ప్రత్యేక డిజైన్ బోర్డులు, అలాగే అనేక అద్భుత ఇల్యూమినేషన్ బోర్డులను ఏర్పాటు చేశారు. దేవాతామూర్తుల పెద్ద బొమ్మలలో శ్రీరామ పట్టాభిషేకం, శ్రీరామ కల్యాణం, అయోధ్య రాముడు, రామబాణం, ఏనుగు మీద శ్రీవారు, గరుత్మంతుడిపై శ్రీవారు, శ్రీ పద్మనాభ స్వామి, అమ్మవారి త్రీడీ రూపం, శ్రీరాముడు – – శబరి, దశావతారాలు, అష్టలక్ష్ములు వంటి దివ్యరూపాలు విద్యుత్ కాంతుల్లో ప్రకాశిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక సౌందర్యాన్ని పంచనున్నాయి.అదేవిధంగా 20 వేల సీరియల్ లైట్స్, 10 వేల ఫ్లడ్ లైట్లు, 500 రంగు రంగుల లైట్లు, 40 జనరేటర్లు, వివిధ రకాల తోరణాలతో ఒంటిమిట్ట అంతా ప్రకాశవంతంగా మారి బ్రహ్మోత్సవాల వైభవాన్ని మరింత పెంచనున్నాయి. ప్రత్యేక ఆకర్షణగా కల్యాణ వేదికఏప్రిల్ 1న నిర్వహించనున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వీక్షించేందుకు వేలాది మంది భక్తులు తరలి రానున్నారు. వారి సౌకర్యార్థం కల్యాణ వేదిక పరిసరాలు, వాహనాల పార్కింగ్ ప్రాంతం మరియు ఆలయ పరిసరాల్లో 24 ఎల్.ఈ.డి వీడియో డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. వీటి ద్వారా భక్తులు ఎక్కడి నుంచైనా శ్రీ సీతారాముల దివ్య కల్యాణాన్ని కనులారా వీక్షిస్తూ భక్తి పరవశంలో తేలియాడేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో బుట్టా రేణుక మరియు బుట్టా శివ నీలకంఠ పాల్గొన్నారు.



**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీశ్రీశ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో శ్రీరామ నవమి సందర్భంగా ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం జరిగింది. బుట్టా రేణుక గారు మరియు బుట్టా శివ నీలకంఠ గారు భక్తిశ్రద్ధలతో పాల్గొని, భక్తులకు స్వామివారి కృపాశీస్సులు ప్రసాదించారు. ఈ ఉత్సవం 27-03-2026న ఎమ్మిగనూరు పట్టణంలోని 25వ వార్డు, రావుస్ డిగ్రీ కళాశాల ఎదురుగా, ఆదోని బైపాస్ రోడ్‌లో ఘనంగా నిర్వహించబడింది.కళ్యాణ మహోత్సవం కేవలం భౌతిక ఉత్సవం మాత్రమే కాక, ఆధ్యాత్మికత, భక్తి, ధర్మం మరియు సత్కర్మల ప్రేరణకు ప్రతీక. ప్రధాన అతిథులుగా బుట్టా రేణుక గారు మరియు బుట్టా శివ నీలకంఠ గారు స్వయంగా పాల్గొని, పేద పండితుల సమక్షంలో అంగరంగ వైభవంగా ఏర్పాట్లను చూసి భక్తులందరికి కృపాశీస్సులు ప్రసాదించారు.వేదమంత్రాల నడుమ ఘనమైన ప్రత్యేక పూజా కార్యక్రమాలు, సంప్రదాయపరమైన ఆచారకృత పద్ధతులు ఘనంగా నిర్వహించబడ్డాయి. భక్తులు, స్థానిక ప్రజలు, యువత, వృద్ధులు మరియు మహిళలు ఉత్సాహభరితంగా పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని, భక్తి శక్తిని పూర్ణంగా అనుభవించారు.శ్రీమతి బుట్టా రేణుక గారు మరియు బుట్టా శివ నీలకంఠ గారు భక్తులతో కలసి కళ్యాణ మహోత్సవాన్ని పూర్ణంగా పాల్గొన్నారు , ప్రజలకు హృదయపూర్వకంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వారి నేరుగా పాల్గొనడం ఈ ఉత్సవానికి మరింత ఆధ్యాత్మిక గౌరవం మరియు ఉల్లాసాన్ని కల్పించింది.ఈ ఘనవార్షికోత్సవం, భక్తి, ఆరాధన, కృపాశీస్సులు మరియు ధర్మబద్ధమైన ఆధ్యాత్మికతతో ప్రతి హృదయాన్ని నింపుతూ, ఎమ్మిగనూరు పట్టణంలో ప్రత్యేక చరిత్రను సృష్టించింది. ప్రతీ భక్తి ఈ మహోత్సవం ద్వారా ఆధ్యాత్మిక శాంతి, ధ్యాన సంతృప్తి, మరియు సద్గుణాలకు ప్రేరణ పొందారు. శ్రీరాముని కళ్యాణ మహోత్సవం ప్రతి ఒక్కరికీ జీవితంలో సద్గుణాలు, నిస్వార్థ భక్తి, సామరస్యాన్ని నేర్పే దివ్య అనుభవంగా నిలిచింది. తెలిపారు ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ మండలంలోని నందిపల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన శ్రీరామచంద్రస్వామి కళ్యాణ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామిరెడ్డి, పంగా శేషారెడ్డి, లోమటి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారుబద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం చల్లగిరిగెల గ్రామంలో వెలసిన శ్రీ పట్టాభిరామ స్వామి ఆలయంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వారి సతీమణి తులసమ్మ , ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ నియోజకవర్గం బూత్ కన్వీనర్లు సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి స్వామివారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో వారికి ఘన స్వాగతం పలికి, శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పూలమాలలు, శాలువాలతో నాయకులను ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ , ఎమ్మెల్యే మాట్లాడుతూ చల్లగిరిగెల గ్రామంలో ఉన్న శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ సమేత ఈ దేవాలయం వేల సంవత్సరాల ప్రాచీన చరిత్ర కలిగినదని, కలియుగ ఆరంభంలో పాండవుల మనవడు జనమేజయ మహారాజు ప్రతిష్ఠించిన పవిత్ర క్షేత్రమని తెలిపారు. ఈ ఆలయానికి దక్షిణ ముఖద్వారం ఉండటం ప్రత్యేకతగా పేర్కొన్నారు. సమీపంలోని కొండలలోని మామిడికోన నుండి ఋషులు వచ్చి స్వామివారిని పూజించేవారని స్థానిక విశ్వాసం ఉందని గుర్తుచేశారు.ఇక్కడ శ్రీరామచంద్ర స్వామి పద్మాసనంలో ధ్యానముద్రతో కూర్చుని ఎదురుగా ఉన్న ఆంజనేయ స్వామికి బ్రహ్మవిద్యా రహస్యాన్ని ఉపదేశిస్తున్నట్లుగా విగ్రహాలు ఉండటం అరుదైన ఆధ్యాత్మిక విశేషమని తెలిపారు. వేదాంత జిజ్ఞాసువైన ఆంజనేయ స్వామి భక్తి పారాయణుడిగా ఆధ్యాత్మిక విద్యను అభ్యసిస్తున్నట్లుగా ఈ విగ్రహాలు సందేశం ఇస్తున్నాయని పేర్కొన్నారు. నల్లసేనపు రాతితో మలచిన సీతారామలక్ష్మణ ఆంజనేయ స్వాముల దివ్య విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయని, ఆలయం చుట్టూ ఉన్న చల్లని ప్రకృతి వాతావరణం, శిల్పకళాసౌందర్యం ఈ క్షేత్రాన్ని మరింత ప్రత్యేకంగా నిలుపుతున్నాయని చెప్పారు.గత 60 సంవత్సరాలుగా విశ్వశాంతి, లోకకళ్యాణం కోసం జరుగుతున్న సప్తాహ భజన మహోత్సవాలు ఈ ఆలయ ప్రాముఖ్యతను తెలియజేస్తున్నాయని తెలిపారు. అనేక మంది భక్తులు ప్రతి ఆదివారం పంటల క్షేమం కోసం ఇక్కడి తీర్థప్రసాదాలను నమ్మకంతో తీసుకెళ్లి పొలాల్లో చల్లడం ఈ క్షేత్రంపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినం నుండి శ్రీరామనవమి వరకు జరిగే ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహించబడుతున్నాయని వెల్లడించారు.

ఈ సందర్భంగా శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, సౌఖ్యం, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు.

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



సీతారాముల కల్యాణ సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించిన దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు అన్నెం నాగమల్లేశ్వర రెడ్డి దంపతులు.శ్రీరామ నవమి వేడుకలలో భాగంగా పలు క్రీడా పోటీలు నిర్వహిస్తున్న నాగమల్లేశ్వరరెడ్డి.శిరివెళ్ల : శ్రీరామనవమి పండుగ సందర్భంగా వేద సంకల్ప సేవ ట్రస్ట్ మరియు దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న శ్రీరామనవమి వేడుకల సంబరాలు.యాల్లూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల రామాలయం నందు శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేద సంకల్ప సేవా ట్రస్ట్ మరియు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ముత్యాల తలంబ్రాలతో కళ్యాణ వేడుకలను వేద పండితుల మంత్ర చరణల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగిందని రామనామ స్మరణతో మనసు ప్రశాంతత సకల శుభాలు కలుగుతాయని శ్రీరామ జయరామ జయజయ రామ వంటి మంత్రాలను జపించడం చాలా మంచిదని పానకం వడపప్పు శ్రీరామునికి నైవేద్యంగా సమర్పిస్తారని ఇది ఆరోగ్యపరంగా ఆధ్యాత్మికంగా కూడా విశేషమైనదని వారు తెలియజేశారు. మారుమూల పల్లెల్లో రామాలయాలలో శ్రీరామనవమి పండుగ నిర్వహించలేని పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఈ యొక్క కార్యక్రమాన్ని యాలూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలోని మరియు ఆంధ్రప్రదేశ్ 73 కు పైగా దేవాలయాలలో మరియు నంద్యాల నియోజకవర్గంలోని గోస్పాడు మండల పరిధిలోని యాలూరు గ్రామంలో గల రామాలయంలో సీతారామ కళ్యాణం మరియు శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహించేందుకు వేద సంకల్ప ట్రస్ట్ వారు సహాయం అందించారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐదు మంది దంపతులు కళ్యాణంలో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అక్కడికి వచ్చినటువంటి భక్తులకు కళ్యాణం అనంతరం తీర్థ ప్రసాదములతో పాటు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం గ్రామంలో శ్రీరాములవారి గ్రామ ఉత్సవం నిర్వహించడం జరిగింది. అలాగే పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేయడం జరిగిందని దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి నాయకులు నాగేశ్వర్ రెడ్డి మరియు ఆ దేవాలయ కమిటీ సభ్యులు యూత్ భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బండి సంజయ్ పాటల వీడియోలు విడుదల: ఆర్ఎస్ఎస్ గీతాలను ఆలపించిన కేంద్ర మంత్రి

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాడిన ఆర్ఎస్ఎస్ గీతాల వీడియోలు విడుదలయ్యాయి. గళమెత్తి పాడాలి, మాతృమూర్తి పదాల ముందర అనే రెండు పాటల వీడియోలను శుక్రవారం కరీంనగర్ విడుదల చేశారు.

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ స్థాపించి శత వసంతాలు పూర్తయిన నేపథ్యంలో ఆర్ఎస్ఎస్ గీతాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే సంకల్పంతో బండి సంజయ్ ఈ గీతాలను ఆలపించారు. బండి సంజయ్ చిన్నప్పటి నుండి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లో పనిచేశారు. జాతీయవాదం, హిందుత్వ సిద్ధాంతాలను పూర్తిగా పుణికి పుచ్చుకున్న బండి సంజయ్ చిన్ననాటి నుండి పాడేవారు.

# శ్రీరామ నవమి వేడుకలలో పాల్గొన్న బిజెపి నాయకులు



**తుగ్గలి:ఉదయం న్యూస్:**

మండల కేంద్రమైన తుగ్గలి నందు శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించిన శ్రీరామనవమి వేడుకలకు వివిధ నియోజకవర్గాల నుండి బిజెపి నాయకులు పాల్గొన్నారు.శ్రీరామనవమి వేడుకలకు విచ్చేసిన బిజెపి నాయకులకు పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి బాణాసంచాలు పేలుస్తూ శాలువాను కప్పి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా శ్రీరామనవమి వేడుకలకు విచ్చేసిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి,ఆలూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుమ్మనూరు నారాయణ, మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బసవరాజు లతో కలసి తుగ్గలి నవీన్ రెడ్డి లు సీతారాముల దేవాలయం నందు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకులు నవీన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా గ్రామం నందు శ్రీరామనవమి కళ్యాణ వేడుకలను మరియు సీతారాముల రథోత్సవ వేడుకలను గ్రామ ప్రజల మరియు పెద్దల సహకారంతో ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని,శ్రీ రామనవమి వేడుకలకు విచ్చేసిన బిజెపి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి మండలం బిజెపి అధ్యక్షులు లక్ష్మన్న,మద్దికేర మండల అధ్యక్షులు శంకర్ బాబు,మాజీ మండల అధ్యక్షులు లక్ష్మణ స్వామి,పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామాంజనేయ స్వామి దేవాలయాల పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మిగనూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉన్న శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయాలను ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారు సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా టిబిపి కాలనీ, ఆదోని రోడ్ శ్రీ సాయి బాబు, పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయం, మిలిటరీ కాలనీ నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయం, ఎంఎస్ నగర్ సీతారామాంజనేయ స్వామి ఆలయం, రామస్వామి ఆలయం, షరఫ్ బజార్ మరియు దైవందిన్నె గ్రామం ఆంజనేయ స్వామి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# బ్యాంకుల్లో డబ్బులు దాచుకుంటున్నారా?



బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసే వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరిగిపోయింది. ఆకర్షణీయ స్థాయిలో వడ్డీ రేట్లు వస్తుండటం దీనికి కారణంగా చెప్పొచ్చు. ఆర్‌బీఐ కిందటేడాది మార్చి నుంచి వరుసగా రెపో రేట్లను పెంచుకుంటూ పోతున్న వేళ బ్యాంకులు.. లపై మంచి వడ్డీ అందిస్తున్నాయి. అయితే ఇప్పుడు ఏ బ్యాంకులో ఎఫ్‌డీ వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.ప్రజలకు ఇన్వెస్ట్‌మెంట్లపై మనసు మళ్లింది. ముఖ్యంగా కరోనా తర్వాతి కాలంలో ప్రజల్లో ధోరణి మారింది. ఇక పొదుపులో స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్లు వంటివి ఉన్నప్పటికీ.. వీటిల్లో రిస్క్ ఉంటుందని చెప్పొచ్చు. అందుకే బ్యాంకుల్లో చేసే వారి సంఖ్య పెరిగింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ గత సంవత్సరం నుంచి వరుసగా రెపో రేట్లను పెంచుకుంటూ పోయింది. ఈ క్రమంలోనే 250 బేసిస్ పాయింట్లు పెంచి 4 శాతం నుంచి 6.50 శాతానికి చేర్చింది. ఇక ఫిక్స్‌డ్ డిపాజిట్లు.. కేవలం సీనియర్ సిటజెన్లకు మాత్రమే కాదు.. ఎవరికైనా నిర్దిష్ట కాల వ్యవధిలో మంచి రాబడి రావాలనుకుంటే వీటిని ఎంచుకోవచ్చు.

అయితే ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసే ముందు వడ్డీ రేట్లను పోల్చుకోవాలి. ఏ బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ వస్తుందో చూడాలి. ఒక్కో బ్యాంకులో వడ్డీ రేట్లు ఒక్కోలా ఉంటాయి. ఇంకా టెన్యూర్లను బట్టి మారుతుంటాయి. అయితే రూ. కోటి లోపు డిపాజిట్లపై వడ్డీ రేట్లు ఏ బ్యాంకులో ఎలా ఉన్నాయో మనం ఇప్పుడు చూద్దాం. 6 నెలల నుంచి ఏడాది లోపు టెన్యూర్ ఉన్న డిపాజిట్లపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 5.25 శాతం నుంచి 5.75 శాతం వడ్డీ వస్తుంది. అదే ఏడాది నుంచి రెండేళ్ల టెన్యూర్ ఉన్న డిపాజిట్లపై 6.80- 7.10 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. రెండేళ్ల నుంచి మూడేళ్ల డిపాజిట్లపై 7 శాతం వడ్డీ వస్తోంది. ఇక ఐదేళ్లు పైబడిన డిపాజిట్లపై 6.50 శాతం వడ్డీ ఇస్తోంది. ఐసీఐసీఐ బ్యాంకులో చూస్తే వడ్డీ రేట్లు 6 నెలల నుంచి ఏడాది లోపు డిపాజిట్లపై మాత్రం 4.75 శాతం నుంచి 6 శాతం వడ్డీ వస్తోంది. ఏడాది నుంచి రెండేళ్ల వ్యవధి డిపాజిట్లపై 6.70 శాతం నుంచి 7.10 శాతం వరకు వడ్డీ ఆఫర్ చేస్తోంది. 2 సంవత్సరాల నుంచి 3 సంవత్సరాల డిపాజిట్లపై 7-7.10 శాతం వడ్డీ ఇస్తోంది. ఐదేళ్ల కంటే ఎక్కువ టెన్యూర్ డిపాజట్లపై ఐసీఐసీఐ బ్యాంక్.. 6.9 శాతం నుంచి 7 శాతం వరకు ఇస్తోంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో 6 నెలల నుంచి ఏడాది టెన్యూర్ ఉన్న లపై 4.50 శాతం నుంచి 6 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. సంవత్సరం నుంచి 2 ఏళ్ల కాల పరిమితి ఉన్న డిపాజిట్స్‌పై మాత్రం 6.60 శాతం నుంచి 7.10 శాతం వడ్డీ ఇస్తోంది. ఇక 2 సంవత్సరాల నుంచి మూడేళ్ల వ్యవధి ఉన్న డిపాజిట్లపై 7-7.15 శాతం ఇస్తోంది. పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఏడాది లోపు టెన్యూర్ ఉన్న డిపాజిట్లు చేసే వారికి 6 నుంచి 6.25 శాతం వడ్డీ వస్తోంది. ఏడాది నుంచి రెండేళ్లపై 6.75 శాతం నుంచి 7.25 శాతం వడ్డీ వస్తోంది. ఇక రెండేళ్ల నుంచి మూడేళ్ల వ్యవధి డిపాజిట్లపై 6.80-7 శాతం వడ్డీ వస్తోంది. ఐదేళ్లు పైబడిన టెన్యూర్డ్ డిపాజిట్లపై 6.50 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.

# దిగ్గజ బ్యాంక్ గుడ్‌న్యూస్..



దేశంలో 85 ఏళ్ల చరిత్ర కలిగిన దిగ్గజ బ్యాంక్ తమ కస్టమర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. రూ.2 కోట్ల లోపు ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను సవరిస్తున్నట్లు తెలిపింది. అందులో ఆ స్పెషల్ స్కీమ్ వడ్డీ రేటు పెంచింది. కొత్త రేట్లు ఎలా ఉన్నాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం. 5 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రైవేట్ రంగ బ్యాంకు జమ్మూ కాశ్మీర్ బ్యాంకు తమ కస్టమర్లకు శుభవార్త అందించింది. రూ. 2 కోట్ల లోపు ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరిస్తున్నట్లు ప్రకటించింది. అందులో 555 రోజుల స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్ వడ్డీ రేట్లను 40 బెసిస్ పాయింట్ల మేర పెంచుతున్నట్లు తెలిపింది. ఈ సవరించిన వడ్డీ రేట్లు నవంబర్ 11, 2023 నుంచి అమల్లోకి వచ్చాయని బ్యాంకు తెలిపింది. ఈ బ్యాంకు 1938 వ సంవత్సరంలో ప్రారంభమైంది.

555 రోజుల స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్.. జమ్మూకశ్మీర్ బ్యాంకు తమ కస్టమర్ల కోసం 555 రోజుల స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్ అందిస్తోంది. తాజాగా ఈ స్పెషల్ ఎఫ్‌డీ వడ్డీ రేట్లను 40 బేసిస్ పాయింట్లు పెంచింది. ప్రస్తుతం డొమెస్టిక్, ఎన్‌ఆర్ఈ, ఎన్‌ఆర్ఓ కస్టమర్లకు 7.10 శాతంగా ఉన్న వడ్డీ రేట్లను 7.50 శాతానికి పెంచింది. అలాగే సీనియర్ సిటిజన్లకు 8 శాతం వడ్డీ రేట్లను అందిస్తోంది. జమ్మూకశ్మీర్ లేటెస్ట్ ఎఫ్‌డీ రేట్లు.. 7 రోజుల నుంచి 45 రోజుల వరకు టెన్యూర్ కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 3.50 శాతం వడ్డీ రేటును అందిస్తోంది.46 రోజుల నుంచి 90 రోజుల డిపాజిట్లపై 4. 60 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది.91 రోజుల నుంచి 180 రోజుల టెన్యూర్ డిపాజిట్లపై 4. 75 శాతం వడ్డీ అందిస్తుంది.181 రోజుల నుంచి 270 రోజుల డిపాజిట్లపై 5.60 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది.222 రోజుల కాలపరిమితి కలిగిన ఫిక్స్ డిపాజిట్లపై బ్యాంకు 6. 30 శాతం వడ్డీ రేటు ఇస్తోంది.271 రోజుల నుంచి 332 రోజుల డిపాజిట్లపై బ్యాంకు 6. 00 శాతం వడ్డీ రేటు కల్పిస్తోంది.333 రోజుల టెన్యూర్ కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6.60 శాతం వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది.334 రోజుల నుంచి ఒక ఏడాది లోపు డిపాజిట్లపై 6. 00 శాతం వడ్డీ అందిస్తుంది.ఒక ఏడాది నుంచి 554 రోజుల వరకు డిపాజిట్లపై బ్యాంకు 7.10 శాతం వడ్డీ అందిస్తోంది. 555 రోజుల కాల పరిమితి కలిగిన డిపాజిట్లపై 7. 50 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. 556 రోజుల నుంచి రెండు ఏళ్లలోపు డిపాజిట్లపై బ్యాంకు 7. 10 శాతం వడ్డీ కల్పిస్తోంది. 2 ఏళ్ల నుంచి 3 ఏళ్లలోపు డిపాజిట్లపై బ్యాంకు 7. 00 శాతం వడ్డీ రేటును ఆఫర్ చేస్తోంది.

# సహారా గ్రూప్ చీఫ్ మృతి..



సహారా గ్రూప్ అధినేత సుబ్రతా రాయ్ మంగళవారం రాత్రి కన్నుమూశారు. ఆయన మరణానంతరం ప్రధానంగా సెబీ వద్ద ఉన్న రూ.25 వేల కోట్ల నగదు ఫోకస్‌లోకి వచ్చింది. సహారా గ్రూప్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ సుబ్రతా రాయ్ కన్నుమూశారు. 75 ఏళ్ల ఆయన గుండెపోటు రావడంతో మంగళవారం రాత్రి 10.30 గంటల ప్రాంతంలో తుది శ్వాస విడిచినట్లు సహారా గ్రూప్ ప్రకటన చేసింది. అయితే, ఇప్పుడు ఓ అంశం తెరపైకి వచ్చింది. అదే సెబీ వద్ద పంపిణీ చేయకుండా ఉన్న రూ.25 వేల కోట్ల నిధులు అంశం వెలుగులోకి వచ్చింది. ఆ డబ్బులు సహారా ఇన్వెస్టర్లకు పంపిణీ చేస్తారా? సుబ్రతా రాయ్ మృతి నేపథ్యంలో ఏం జరగనుంది? అనేది ప్రస్తుతం చర్చకు దారి తీసింది. ఆ వివరాలు ఓసారి పరిశీలించే ప్రయత్నం చేద్దాం. సహారా గ్రూప్ చీఫ్ సుబ్రతా రాయ్ మరణానంతరం క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ ఖాతాల ఉన్న పంపిణీ చేయని ఫండ్స్ రూ.25 వేల కోట్లు ప్రస్తుతం ఫోకస్ లోకి వచ్చాయి. ఆయన పోజీ స్కీమ్‌లతో నిబంధనలు అతిక్రమించినట్లు నియంత్రణ, చట్టపరమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. 2011లో క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజీ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబీ.. రెండు సహారా గ్రూప్ సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. అందులో సహారా ఇండియా రియల్ ఎస్టేట్ కార్పొరేషన్ లిమిటెడ్, సహారా హౌసింగ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌లు ఉన్నాయి. బాండ్ల ద్వారా సుమారు 3 కోట్ల మంది ఇన్వెస్టర్ల ద్వారా సేకరించిన డబ్బులను రిఫండ్ చేయాలని ఆదేశించింది సెబీ. తమ రూల్స్, రెగ్యులేషన్స్‌ను అతిక్రమించినట్లు గుర్తించిన క్రమంలో ఈ ఆదేశాలు జారీ చేసింది సెబీ. దీర్ఘకాలం పాటు ఈ అంశంపై పోరాటం చేశారు సహారా చీఫ్ సుబ్రతా రాయ్. అయితే, సుప్రీం కోర్టులో ఆయనకు ఎదురుదెబ్బ తగిలింది. ఆగస్టు 31, 2012న సెబీ ఆదేశాలను సమర్థిస్తూ సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. సహారాకు చెందిన ఆ రెండు సంస్థలు ఇన్వెస్టర్ల నుంచి వసూలు చేసిన డబ్బులను 15 శాతం వడ్డీ రేటుతో తిరిగి చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. అయితే, 95 శాతానికిపైగా ఇన్వెస్టర్లకు నేరుగా రిఫండ్ చేసినట్లు గ్రూప్ వెల్లడించింది. అయినప్పటికీ పెట్టుబడిదారులకు తదుపరి రిఫండ్ కోసం సెబీ వద్ద దాదాపు రూ.24 వేల కోట్లు డిపాజిట్ చేయాల్సిందిగా సుప్రీం కోర్టు తెలిపింది. 11 ఏళ్ల తర్వాత సుమారు రూ.138.07 కోట్లు రీఫండ్ చేసినట్లు సమాచారం. మరోవైపు.. సెబీ ప్రత్యేకంగా తెరిచిన బ్యాంక్ ఖాతాలో రూ.24 వేల కోట్లు జమ చేయగా.. ఇప్పుడు అవి రూ.25 వేల కోట్లకు చేరినట్లు తెలుస్తోంది. సెబీ వార్షిక నివేదిక ప్రకారం.. మార్చి 31, 2023 నాటికి 19,650 దరఖాస్తులు వచ్చాయి. అందులో 17,526 దరఖాస్తులకు సంబంధించి రూ. 138.07 కోట్లు రిఫండ్ చేసింది. అందులో వడ్డీ రూ.67.98 కోట్లుగా ఉన్నట్లు తెలిపింది. మిగిలిన దరఖాస్తుల కు సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించక పోవడంతో వాటిని తిరస్కరించినట్లు తెలిపింది. ప్రస్తుతం సహారా గ్రూప్ అధినేత సుబ్రతా రాయ్ మృతి చెందిన క్రమంలో మరోసారి ఆ రూ.25 వేల కోట్లు ఫోకస్‌లోకి వచ్చాయి. ప్రస్తుతం సెబీ ఎలాంటి నిర్ణయం తీసుకోనుందని వేచి చూడాల్సిందే.

# పీఎం కిసాన్ డబ్బులు పడ్డాయ్..

పీఎం కిసాన్ నిధుల్ని ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. నవంబర్ 15న ఝూరడ్ పర్యటనలో ఉన్న ప్రధాని.. 15వ విడత డబ్బుల్ని రైతుల అకౌంట్లలో వేశారు. మొత్తం 8 కోట్ల మందికిపైగా అర్హులైన రైతుల ఖాతాల్లోకి రూ. 18 వేల కోట్లకుపైగా నగదు జమ అయింది. ఈ స్కీం కింద 15వ విడతలో భాగంగా ఒక్కో రైతు అకౌంట్లోకి రూ. 2 వేలు వచ్చి చేరాయి. పీఎం కిసాన్ అధికారిక పోర్టల్ ప్రకారం.. పీఎం కిసాన్ రిజిస్టర్డ్ రైతులు ఇ-కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలి. పీఎం కిసాన్ పోర్టల్‌లో ఈ ఓటీపీ బేస్డ్ ఇకేవైసీ అందుబాటులో ఉంది. బయోమెట్రిక్ బేస్డ్ ఇ-కేవైసీ కోసం అయితే కామన్ సర్వీస్ సెంటర్లను సందర్శించాలి. రైతుల సంక్షేమం కోసం.. పంట సాయం అందించే ఉద్దేశంతో కేంద్రం.. దీనికింద అర్హులైన రైతులకు ఏటా పంటసాయం కింద రూ. 6 వేలు అందిస్తోంది. ప్రతి 4 నెలల కు ఓసారి రూ. 2 వేల చొప్పున ఇస్తోంది. ఈ డబ్బు లు నేరుగా రైతుల అకౌంట్లలో జమవుతాయి. ఇకేవైసీ పూర్తి చేసిన రైతుల ఖాతాల్లో మాత్రమే డబ్బు లు పడతాయని కేంద్రం ఇప్పటికే స్పష్టం చేసింది. డబ్బులు పడకున్నా.. అసలు బెనిఫిషియరీ లిస్ట్‌లో మీ పేరు ఉందో లేదో కూడా చెక్ చేసుకోవచ్చు. దీని కోసం పీఎం కిసాన్ పోర్టల్‌లో బెనిఫిషియరీ లిస్ట్‌లో మీ రాష్ట్రం, జిల్లా, ఉప జిల్లా , బ్లాక్, విలేజ్ ఎంటర్ చేసి గెట్ రిపోర్ట్‌పై క్లిక్ చేయాలి. అక్కడ మీ పేరు ఉందో లేదో తెలుస్తోంది.

# సెకెనుకి 150 సినిమాలు..



గత రెండు దశాబ్దాల్లో ప్రపంచ అభివృద్ధిలో చైనా తనదైన ముద్ర వేస్తోంది. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ అమెరికా వంటి అగ్రరాజ్యాన్ని సైతం అధిగమించి ముందుకెళ్తోంది. తాజాగా, ఇంటర్నెట్ సేవలకు సంబంధించిన మరో సంచలనానికి తెరతీసింది డ్రాగన్. ఏకంగా ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్‌ను ఆవిష్కరించి.. ఆశ్చర్యానికి గురిచేసింది. దీని వేగం 1.2 టెరా బైట్స్ కాగా.. ఇప్పటి వరకూ అమెరికాలో ఉన్న 5 జీ వేగం 400 గిగా బైట్లు. సాంకేతిక అభివృద్ధి విషయంలో చైనా మరో సంచలనా నికి తెరతీసింది. ప్రపంచంలోని అత్యంత వేగ వంతమైన ఇంటర్నెట్ నెట్‌వర్క్‌ను చైనా సంస్థ లు సోమవారం ఆవిష్కరించాయి. సెకనుకు 1.2 టెరాబైట్ డేటాను ప్రసారం చేయగల సామర్థ్యం దీని సొంతమని సౌత్ చైనా మార్నిం గ్ పోస్ట్ కథనం పేర్కొంది. ఈ వేగం ప్రస్తుత ప్రధాన ఇంటర్నెట్ మార్గాల కంటే పది రెట్లు ఎక్కువని తెలిపింది. ఈ ప్రాజెక్ట్‌ను సింఘువా విశ్వవిద్యాలయం, చైనా మొబైల్, హువాయ్ టెక్నాలజీస్, సెర్నెట్ కార్పొరేషన్ సంయుక్తంగా చేపట్టాయి. మొత్తం 3,000 కిలోమీటర్లకు పైగా విస్తరించిన ఈ నెట్‌వర్క్.. బీజింగ్, వుహాన్, గ్వాంగ్జూలను విస్తృతమైన ఆప్టికల్ ఫైబర్ కేబులింగ్ సిస్టమ్ ద్వారా అనుసంధానం చేస్తుంది. సెకనుకు 1.2 టెరాబైట్‌ల (1,200 గిగాబైట్‌లు) డేటాను ప్రసారం చేసే సామర్థ్యా న్ని కలిగి ఉంది. ప్రస్తుతం ప్రపంచంలోని చాలా ఇంటర్నెట్ నెట్‌వర్క్‌లు సెకనుకు కేవలం 100 గిగాబైట్ల వేగంతో పనిచేస్తాయి. అమెరికా ఇటీవలే సెకనుకు 400 గిగాబైట్ల వేగంతో 5జీ ఇంటర్నెట్‌ను ఆవిష్కరించింది. ముఖ్యంగా బీజింగ్-వుహాన్-గ్వాంగ్జూ కనెక్షన్ చైనా భవిష్యత్తు ఇంటర్నెట్ టెక్నాలజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భాగం. దశాబ్దం పాటు కొనసాగిన కార్యాచరణ, జాతీయ చైనా ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నెట్‌వర్క్ (సెర్నెట్) కృషికి ఫలితం ఇది. జులైలో యాక్టివ్ చేసిన ఈ ప్రాజెక్టును సోమవారం అధికారికంగా ప్రారంభించారు. నెట్‌వర్క్ అన్ని ఆపరేషనల్ పరీక్షలను విజయవంతంగా పూర్తిచేసి, విశ్వసనీ యంగా పనిచేసినట్టు అధికారులు తెలిపారు. హువాయి టెక్నాలజీస్ వైస్-ప్రెసిడెంట్ వాంగ్ లీ మాట్లాడుతూ.. నెట్‌వర్క్ నిజంగా ఎంత వేగం గా ఉందో అర్థం చేసుకోవడానికి ఇదో ఉదా హరణ అని అన్నారు. 'ఇది కేవలం ఒక సెకను లో 150 హై-డెఫినిషన్ ఫిల్మ్‌లకు సమానమైన డేటాను బదిలీ చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది' అని వివరించారు. 'సూపర్‌ఫాస్ట్ లైన్ విజయవంతమైన ఆపరేషన్ మాత్రమే కాదు, చైనాకు ఇంకా వేగవంతమైన ఇంటర్నెట్‌ను నిర్మించడానికి అధునాతన సాంకేతికతను కూడా అందిస్తుంది'అని చైనీస్ అకాడమీ ఆఫ్ ఇంజనీరింగ్‌కు చెందిన ఎఫ్ఐటీఐ ప్రాజెక్ట్ లీడర్ వు జియాన్‌పింగ్ వ్యాఖ్యానించారు. సింఘువా యూనివర్సిటీకి చెందిన జు మింగ్‌వీ దీనిని సూపర్‌ఫాస్ట్ రైలు ట్రాక్‌తో పోల్చారు. అదే స్థాయిలో డేటాను తీసుకువెళ్లేందుకు 10 సాధారణ ట్రాక్‌ల అవసరాన్ని ఇది భర్తీ చేస్తుందని, ఫలితంగా మరింత ఖర్చుతో కూడుకున్న, నిర్వహించదగిన వ్యవస్థ ఏర్పడుతుందని వివరించారు. దీనికి అవసరమైన సిస్టమ్ సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ అన్నీ దేశీయంగా తయారుచేసినట్టు ఆయన వెల్లడించారు.

# నా బ్లడ్‌తో మా నాన్న వయసు తగ్గిపోయింది



భూమిపై పుట్టిన ప్రతి జీవీ గిట్టక మానదు.. ఎంతటి వాళ్లైనా మరణాన్ని తప్పించుకోలేరు. కానీ, అందుబాటులోకి వచ్చిన ఆధునిక శాస్త్ర సాంకేతిత, వైద్యం ద్వారా వయసురీత్యా శరీరంలో వచ్చే మార్పులను మాత్రం తప్పించుకోవచ్చని చెబుతున్నారు. వయసు పెరుగుతున్నా కొద్దీ తమ శరీరంలో చోటుచేసుకునే మార్పులపై చాలా మంది నిరాశకు గురవుతారు. ఈ నిరుత్సాహాన్ని తగ్గించేందుకు సరికొత్త టెక్నాలజీ పుట్టుకొచ్చింది దీని ద్వారా ఆరోగ్యకరంగా, ఎక్కువ కాలం జీవించే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు అంటున్నారు.

అమెరికాకు చెందిన వ్యాపారవేత్త బ్రెయిన్ జాన్సన్ జన్యుపరమైన చికిత్సతో తన వయసు తగ్గించుకోడానికి ఏడాదికి కోట్లాది రూపాయలను ఖర్చుచేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ చికిత్స వల్ల తన వయసు మాత్రమే కాకుండా అతడి తండ్రి వయసు కూడా తగ్గిపోయిందని చెప్పాడు. తన రక్తాన్ని ఎక్కించుకున్న తన తండ్రి వయసు 25 ఏళ్లు తగ్గిపోయిందని ట్వీట్ చేశాడు. తన ఒంటి నుంచి తీసిన లీటరు ప్లాస్మాను 71 ఏళ్ల వయసున్న తన తండ్రికి ఎక్కించడంతో ఆయన వయసు 46కు తగ్గిపోయిందని ట్విట్టర్‌లో వెల్లడించాడు. అయితే, ఈ ప్రక్రియలో చాలా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని, ఫలితాల విషయంలో కొన్ని పరిమితులను గుర్తించినట్టు తెలిపారు. 'నా రక్తంలోని లీటరు ప్లాస్మాను స్వీకరించిన తర్వాత మా నాన్న (71 ఏళ్లు) వృద్ధాప్య వేగం 25 సంవత్సరాలకు సమానంగా తగ్గింది.. చికిత్స తీసుకున్నన ఆరు నెలల తర్వాత కూడా అదే స్థాయిలో ఉంది. అంటే ఏమిటి? మనం ఎంత పెద్దవారైతే అంత వేగంగా వృద్ధాప్యం వస్తుంది. నా ప్లాస్మాలో 1 లీటరు తీసుకున్న తర్వాత మా నాన్న 46 ఏళ్ల వయస్సుకు తగ్గిపోయారు.. గతంలో అతను 71 ఏళ్ల వయస్సు వృద్ధాప్యంలో ఉన్నాడు. నేను అతడి రక్తం పంచుకుపుట్టిన వ్యక్తిని' అని ట్వీట్ చేశారు. ఆయన వృద్ధాప్య రేటు తగ్గడానికి కారణం తన నుంచి తీసుకున్న లీటరు కంటే అతడి స్వంత ప్లాస్మాలోని 600 మిల్లీలీటర్లను తొలగించడం వల్ల కావచ్చునని కూడా అభిప్రాయపడ్డారు. కాగా, ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వయసు తగ్గించేందుకు తాను తీసుకుంటున్న చికిత్సల గురించి బ్రెయిన్ వెల్లడించిన విషయం తెలిసిందే. చికిత్సలో భాగంగా రోజుకు 111 ఔషధాలను తీసుకుంటూ.. పురోగతిని ట్రాక్ చేయడానికి వివిధ ఆరోగ్య పర్యవేక్షణ పరికరాలను కూడా ఉపయోగిస్తున్నారు. తలపై ఎరుపు కాంతికి, మలం నమూనాలను సేకరించడానికి బేస్ బాల్ టోపీని ధరిస్తారు. అంతేకాదు, రాత్రివేళ అంగస్తంభనలను గమనించేందుకు పురుషాంగానికి చిన్న జెట్ ప్యాక్‌ను అమర్చి నిద్రపోతారు. తన మొత్తం శరీరాన్ని యాంటీ ఏజింగ్ అల్గారిథమ్‌కి మార్చడమే లక్ష్యమని జాన్సన్ చెప్పారు. ప్రస్తుతం ఆయన వయసు 46 ఏళ్లు కాగా.. అవయవాలు 18 ఏళ్ల యువకుడిలా పనిచేయించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉదయం 5 గంటల కల్లా నిద్రలేచే జాన్సన్.. 11 గంటలకే లంచ్ పూర్తిచేస్తారు. ఉదయం 6 నుంచి 11 గంటల మధ్య 2,250 క్యాలరీల ఆహారం తీసుకుంటారు. రాత్రి 8.30 గంటలకే నిద్రపోతారు. ఈ చికిత్స కోసం ఏకంగా 30 మంది వైద్యులను నియమించుకోవడం గమనార్హం.

# పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంతో ఆయుధాలు అమ్ముకుంటోందా..?

పాకిస్థాన్‌లో ప్రస్తుతం దారుణమైన పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతోంది. ఒకవైపు రాజకీయంగా అస్థిరత ఏర్పడగా.. మరోవైపు.. ఆర్థిక సంక్షో భంతో తీవ్ర ఇబ్బందుల్లో చిక్కుకుంది. ఈ క్రమంలోనే ఆ దేశం గురించి సంచలన విషయం ఒకటి బయట పడింది. ఆర్థికంగా తీవ్రంగా కూరుకుపోయిన పాక్.. తమ వద్ద ఆయుధాలను బయటి దేశాలకు విక్రయించి.. డబ్బులు సమకూర్చుకుంటోందని కథనాలు వెలువడటం సంచలనంగా ఆర్థిక సంక్షోభం నుంచి బయటికి వచ్చేందుకు తమ వద్ద ఉన్న ఆయుధాలను విక్రయిస్తోందని పాక్ మీడియా పేర్కొనడం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాశంగా మారింది. ప్రస్తుతం రష్యా- ఉక్రెయిన్ మధ్య దాదాపు 2 ఏళ్లుగా సాగుతున్న యుద్ధం నేపథ్యంలో డబ్బులు సంపాదించుకు నేందుకు పాకిస్థాన్ ఉక్రెయిన్‌కు ఆయుధాలను అమ్ముకుంటోందని పేర్కొంది. ఈ ఆయుధా లను విక్రయించడంలో భాగంగా గత సంవత్సరం పాకిస్థాన్.. అమెరికాకు చెందిన 2 ప్రైవేట్ కంపెనీలతో ఆయుధ ఒప్పందాలు చేసుకుందని వెల్లడించింది. ఆ ఒప్పందం ద్వారా 364 మిలియన్ డాలర్లు అంటే మన భారత కరెన్సీలో రూ. 3 వేల కోట్లకు పైగా పాకిస్థాన్ సంపాదించినట్లు తెలుస్తుంది. రష్యాతో ఉక్రెయిన్ చేస్తున్న యుద్ధంలో భాగంగా ఉక్రెయిన్‌కు మందుగుండు సామగ్రిని సరఫరా చేయడం ద్వారా పాకిస్తాన్ ఈ రూ.3 వేల కోట్లను సంపాదించిందని పాక్ మీడియా తెలిపింది. అమెరికన్ ఫెడరల్ ప్రొక్యూర్‌మెంట్ డేటా సిస్టమ్ నుంచి వెల్లడైన ఈ ఒప్పందం వివరాల ప్రకారం.. అమెరికాకు చెందిన గ్లోబల్ మిలిటరీ, నార్త్రోప్ గ్రుమ్మన్ అనే రెండు కంపెనీలకు 155 ఎంఎం షెల్స్‌ను విక్ర యించేందుకు



పాకిస్తాన్ ఒప్పందాలు చేసుకు ందని బీబీసీ ఉర్దూ ఒక కథ నాన్ని ప్రసారం చేసింది. అయితే డబ్బును సమకూర్చుకునేందుకు తాము ఆయుధాలను విక్రయించినట్లు వస్తున్న వార్తలు, కథనాలను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఉక్రెయిన్‌కు తాము ఎలాంటి మందుగుండు సామాగ్రిని అందించలేదని పాకిస్థాన్ స్పష్టం చేసింది. ఇక ఇదే విషయాన్ని ఇస్లామాబాద్‌లోని పాక్ విదేశాంగ కార్యాలయం కూడా వెల్లడిం చింది. ఉక్రెయిన్‌కు ఆయుధాలు, మందుగుండు సామగ్రిని విక్రయించినట్లు వస్తున్న ఆరోపణ లను కొట్టిపారేసింది. ఈ మేరకు ఉక్రెయిన్, రష్యా మధ్య కొనసాగుతున్న యుద్ధంలో పాకిస్తాన్ రెండు దేశాల మధ్య తటస్థ విధానాన్ని కొనసాగిస్తోందని పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయం తాజాగా ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు వారికి ఎలాంటి ఆయుధాలు గానీ.. మందుగుండు సామాగ్రిని కానీ అమ్ముకోలేదని స్పష్టం చేసింది. అయితే ఈ ఒప్పందాలు జరిగినట్లు చెబుతున్న సమయంలో పాకిస్థాన్‌లో ఇమ్రాన్‌ఖాన్ నేతృత్వంలోని పాకిస్తాన్ డెమోక్రటి క్ మూవ్‌మెంట్ పాలనలో జరిగాయని పేర్కొంది. అయితే గత సంవత్సరం ఏప్రిల్‌లో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి ప్రధాని ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పాకిస్థాన్ డెమోక్రటిక్ మూవ్‌మెంట్ ప్రభుత్వాన్ని.. పీఎండీ పార్టీ గద్దె దింపిందని తెలిపింది. 2022 ఫిబ్రవరి 24 వ తేదీన ఉక్రెయిన్‌పై సైనిక చర్యకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆదేశించిన సమయంలో అప్పుడు ప్రధానిగా ఉన్న ఇమ్రాన్ ఖాన్ రష్యాలో పర్యటించినట్లు పాక్ తెలిపింది. మరోవైపు.. బీబీసీ ఉర్దూ ఇచ్చిన నివేదిక ప్రకారం.. అమెరికా కేంద్రంగా పనిచేసే గ్లోబల్ మిలిటరీ కంపెనీకి 232 మిలియన్ డాలర్లు అంటే మన కరెన్సీలో రూ.2 వేల కోట్ల విలువైన కాంట్రాక్టు లభించిందని తెలిపింది. ఇక నార్త్‌రోప్ గ్రుమ్మన్‌తో 131 మిలియన్ డాలర్లు అంటే రూ.వెయ్యి కోట్ల విలువైన మరో ఒప్పందంపై పాక్ సంతకం చేసిందని తెలుస్తోం ది. ఈ ఒప్పందాల గడువు అక్టోబర్ 2023 అంటే గత నెలతో ముగిసింద ని బీబీసీ ఉర్దూ నివేదికలో వెల్లడైంది. నూర్ ఖాన్ ఎయిర్ బేస్ నుంచి ఐదుసార్లు రావల్పిండిలో ల్యాండ్ అయిన బ్రిటిష్ మిలటరీ కార్గో విమానంలో ఆ ఆయుధాలను సరఫరా చేశారని ఈ నివేదికలో ఆరోపణలు ఉన్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో పాకిస్థాన్ ఆయుధాల ఎగుమతులు 3 వేల శాతం పెరిగాయని స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్ డేటా కూడా ప్రకటించిందని బీబీసీ ఉర్దూ సాక్ష్యాలను కూడా వెల్లడించింది. పాకిస్తాన్ 2021-22లో 13 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.100 కోట్ల విలువైన ఆయుధాలను ఎగుమతి చేయగా.. 2022-23 లో 415 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.3500 కోట్లకు చేరుకున్నాయని పేర్కొంది.




తెరుచుకున్న హోర్ముజ్ జలసంధి సరుకు రావాణాకు ఇరాన్ అనుమతి టెహ్రాన్,మార్చి26(ఆర్‌ఎన్‌ఎ): భారత్‌తో సహా మిత్ర దేశాలకు హోర్ముజ్ జలసంధిని తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. హోర్ముజ్ ద్వారా సరుకు రవాణా నౌకల రాకపోకలకు అనుమతి ఇచ్చినట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి ప్రకటించారు. భారత్, చైనా, రష్యా, ఇరాక్, పాకిస్తాన్‌లకు సరుకు రవాణాకు అనుమతి లభించింది. అబ్బాస్ అరఘ్చి స్పందన గురించి ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ ఒక ప్రకటనలో తెలిపింది. హోర్ముజ్ జలసంధిని తెరవాలని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ అభ్యర్థించారు. దీని నేపథ్యంలోనే ఇరాన్ ఈ చర్య తీసుకున్నట్లు సమాచారం. మధ్యప్రాచ్యంలో యుద్ధాన్ని ముగించాలని గుటెర్రెస్ అమెరికా, ఇజ్రాయిల్‌లను కోరారు. 'హోర్ముజ్ జలసంధిని మూసివేయడం చమురు, గ్యాస్ రవాణాను స్తంభింపజేస్తోంది. ఈ ప్రాంతంలో, వెలుపల పౌరులు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారు, అభద్రతతో జీవిస్తున్నారు. సంఘర్షణ పరిణామాలను తగ్గించడానికి పోరాటాన్ని ముగించడమే సరైన నిర్ణయం' అని గుటెర్రెస్ ఒక ప్రకటనలో రాశారు.

# ట్రంప్ మూర్ఖానికి ప్రపంచదేశాలు మూల్యం !

అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఈ సంవత్సరపు అతిపెద్ద విలన్లుగా ప్రపంచంలో అవతరించారు. తమ యుద్ధ దాహానికి ప్రపంచాన్ని బలి తీసుకున్నారు. ఆయుధ సంపత్తి ఉందికదా అని ఇరాన్‌పై విచ్చలవిగిగా జరిపిన బాంబు దాడిలో ఇప్పటికే ఇరాన్ బాగా దెబ్బతింది. ఇరాన్ దాడుల్లో గల్ఫ్ దేశాలు కూడా దెబ్బిన్నాయి. ఈ క్రమంలో ఏం సాధించారో ట్రంప్ ప్రపంచానికి చెప్పాలి. గతంలో ఇరాక్‌లో ఇలాంటి దడి చేసి సద్దాం హెస్సేన్‌ను ఉరేశారు. ఇక్కడ ఖమేనీని చంపేశారు. వీరి యుద్ధాలు ప్రపంచానికి సంకటంగా మారాయి. ట్రంప్ తీరుతో ప్రపంచం కొరివితో తలగోక్కున్నట్లుగా తయారయ్యింది. ఇరాన్‌ను లొంగదీసుకుంటానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. క్రమంగా వెనక్కి జారుకున్నారు. చర్చలు జరుగుతు న్నాయని, ఐదు రోజులపాటు యుద్ధానికి విరామం ఇస్తున్నామని ప్రకటించారు. అయితే, ఇరాన్ మాత్రం.. యుద్ధం మొదలైనప్పటి నుంచీ ఇప్పటి వరకూ.. తమకూ అమెరికాకు మధ్య ఎటువంటి చర్చలు జరగలేదని, తాము చర్చలకు సిద్ధంగా లేమని స్పష్టం చేసింది. మీరు దాడులు మొదలు పెట్టి మీరే షరతులు పెడతారా అని నిలదీసింది. మేమూ షరతలు పెడతామని చెప్పింది. మొత్తమ్మీద, ట్రంప్ మాటలకు విశ్వసనీయత లేద ని, రోజుకో మాట మాట్లాడటమే ఆయన తీరని మరోసారి రుజువైంది. ఏదేమైనా.. ట్రంప్ వెనక్కి తగ్గటం మాత్రం కాదనలేని వాస్తవం. ట్రంప్ తీరుపై స్వదేశంలోనూ తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇజ్రాయిల్ కోల్పోయిందేమీ లేదు క ఆనీ, అమెరికా భారీగా నష్టాన్ని మూటగట్టుకుంది. ఓ రకంగా చెప్పాలంటే యుద్ధంలో ఇరాన్ గెలిచిందనే చెప్పాలి. ఇరాన్ మీద కయ్యానికి కాలు దువ్వినప్పుడు అమెరికా–ఇజ్రాయెల్ లకు ఓ స్పష్టమైన లక్ష్యం లేదు. ఖమేనీ సారథ్యంలోని ప్రభుత్వాన్ని పడగొడతామని ఒకసారి, ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేయకుండా చూడటం అని మరోసారి, ఇరాన్ నుంచి అమెరికాకు ముప్పు పొంచి ఉందని, ఆ దేశాన్ని లొంగదీసుకుంటామని ఇంకోసారి.. ఇలా పూటకో మాట చెప్పారు ట్రంప్. మరోవైపు, తమ మీద రుద్దిన ఈ యుద్ధాన్ని ఎదుర్కొని తమ దేశ సమగ్రతను కాపాడుకునే ఏకైక, స్పష్టమైన లక్ష్యంతో ఇరాన్ యుద్ధంలోకి దిగింది. అంతులేని యుద్ధాలకు ముగింపు పలుకుతానని, అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తానంటూ రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్.. అమెరికాకు ఏ విధంగానూ అవసరం లేని యుద్ధం చేస్తున్నారన్న భావన అమెరికన్లలో వ్యాపించింది. తాము కట్టిన పన్నుల్ని నెతన్యాహూ కోసం ఎందుకు ఖర్చు చేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, అమెరికాలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత పెరిగాయి. స్థిరచిత్తం లేని ట్రంప్ మాటలతో, చేతలతో అమెరికా అధ్యక్ష పదవి ఓ జోకులాగా తయారైంది. స్వయంగా ట్రంప్ మద్దతుదారులు కూడా ఈ యుద్ధాన్ని సమర్థించటం లేదు. సర్వేల్లో ట్రంప్ ప్రజాదరణ రోజురోజుకీ దిగజారుతోంది. మరోవైపు, ఈ ఏడాది చివర్లో అమెరికా ప్రతినిధుల సభకు ఎన్నికలు జరగనున్నాయి. అధికారపక్షమైన రిపబ్లికన్ పార్టీకి పరిస్థితులు ఏమాత్రం సానుకూలంగా లేవన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే, తాజాగా వెనక్కి తగ్గారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వెనెజువెలాలో అధ్యక్షుడు మదురో అధికారిక నివాసంపై దాడి చేసి రాత్రికి రాత్రి కిడ్నాప్ చేసి అమెరికాకు తీసుకొచ్చిన ట్రంప్.. ఇరాన్ మీద కూడా అదే ఎ÷–లాన్ అమలు చేయాలని భావించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ రాజధాని టెహ్రాన్‌లో సైనిక, పౌర ఉన్నతాధికారులతో సమావేశమైన తరుణంలో వారి మీద అమెరికా, ఇజ్రాయెల్ అకస్మాత్తుగా బాంబులు కురిపించాయి. వారిని హత్య చేసి యుద్ధం ప్రారంభించాయి. ఖమేనీ హత్య తర్వాత.. అప్పటి వరకూ ఉన్న అంతర్గత విభేదాలు, ప్రభుత్వం మీద ఉన్న అసమ్మతిని కూడా పక్కనపెట్టి.. దేశ పరిరక్షణకు యావత్ ఇరాన్ ఒక్కటైంది. ఆ దేశంలోని ప్రతీ పట్టణంలో.. ఓవైపు క్షిపణులు, బాంబులు పడుతున్నా కూడా బెదరకుండా.. రోడ్ల మీదికి పెద్ద సంఖ్యలో వచ్చి ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తూ ర్యాలీలు జరిపారు. ఇప్పటికీ ఇవి కొనసాగుతున్నాయి. ఇరాన్ బలాబలాలేమిటి అన్నది సమగ్రంగా సమీక్షించకుండానే ట్రంప్ ఈ యుద్ధంలోకి దిగారు. అమెరికా సైన్యాధికారులతో సంప్రదించలేదు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నేతృత్వంలోని శక్తిమంతమైన యూదు లాబీ మాటలువిని ట్రంప్ యుద్ధం నిర్ణయం తీసుకున్నారని స్వయంగా అమెరికా ఉగ్రవాద నిరోధక విభాగం డైరెక్టర్ జో కెంట్ వెల్లడించి నిరసనగా పదవికి రాజీనామా చేశారు. గల్ఫ్ మొత్తానికి యుద్ధాన్ని విస్తరిస్తుందని ట్రంప్, నెతన్యాహు ఊహించి ఉండరు. ఇక హోర్ముజ్ జలసంధిని అడ్డుకోవటం ద్వారా ఇరాన్ తన వద్ద ఉన్న బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించింది. దీంతో యుద్ధం ప్రభావం యావత్ ప్రపంచం మీద పడింది. దీనికి ట్రంప్ దూకుడే కారణం. ప్రపంచం యావత్తూ గ్యాస్, ఇంధనాల కొరతతో అల్లుడుతోంది. ఆయా దేవాల ఆర్థిక స్థితి దారుణంగా పడిపోయింది.

**మరోవైపు, ఈ ఏడాది చివర్లో అమెరికా ప్రతినిధుల సభకు ఎన్నికలు జరగనున్నాయి. అధికారపక్షమైన రిపబ్లికన్ పార్టీకి పరిస్థితులు ఏమాత్రం సానుకూలంగా లేవన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే, తాజాగా వెనక్కి తగ్గారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వెనెజువెలాలో అధ్యక్షుడు మదురో అధికారిక నివాసంపై దాడి చేసి రాత్రికి రాత్రి కిడ్నాప్ చేసి అమెరికాకు తీసుకొచ్చిన ట్రంప్.. ఇరాన్ మీద కూడా అదే ఎ÷-లాన్ అమలు చేయాలని భావించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ రాజధాని టెహ్రాన్‌లో సైనిక, పౌర ఉన్నతాధికారులతో సమావేశమైన తరుణంలో వారి మీద అమెరికా, ఇజ్రాయెల్ అకస్మాత్తుగా బాంబులు కురిపించాయి.**

**అమెరికాను ఎదుర్కొనేలా ఇరాన్ ఎత్తులు ఖర్గ్ ఐలాండ్‌లో బారగీ మందుపాతరలుటెహ్రాన్ ఇరాన్‌కు అత్యంత కీలకమైన ఖర్గ్ ఐలాండ్ ను స్వాధీనం చేసుకునే ఉద్దేశంతో పర్షియన్ గల్ఫ్‌లో అమెరికా తన బలగాలను మోహరిస్తోందని వార్తలు వస్తున్న ఈనేపథ్యంలో ఖర్గ్‌ను రక్షించుకునేందుకు ఇరాన్ సిద్ధమైంది. ఇందుకోసం అమెరికా దళాలను అక్కడ అడుగుపెట్టనీయకుండా ఇరాన్ భారీగా మందుపాతరలు అమర్చినట్లు సమాచారం. వాటితో విధ్వంసకర ఉచ్చులు పన్నుతోందని తెలుస్తోంది. అంతేకాకుండా అక్కడికి భారీగా బలగాలను కూడా తరలిస్తున్నట్లు అంతర్జాతీయ వార్తా కథనం వెల్లడించింది. హర్ముజ్ జలసంధిని తెరిపించేలా ఒత్తిడి తెచ్చేందుకు ఖర్గ్‌ను ఓ సాధనంగా వాడాలని ట్రంప్ యంత్రాంగం యోచిస్తోంది. పశ్చిమాసియా ప్రాంతంలోని ఓ దేశం సహకారంతో ద్వీపాలను ఆక్రమించు కోవాలని మా శత్రువులు సన్నాహాలు చేస్తున్నారన్న నిఘా సమాచారం ఉంది. శత్రువుల కదలికలను మేం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. శత్రువు ఒక్క అడుగు ముందుకువేసినా.. పశ్చిమాసియాలోని ఆ దేశంలోని కీలక మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ఎడతెగని దాడులు చేస్తాం అని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఎంబీ ఘలిబాఫ్ ఇప్పటికే హెచ్చరికలు చేశారు. అమెరికా సైనికులు, కమాండర్ల ఆచూకీ చెప్పండంటూ పశ్చిమాసియా దేశాలకు ఇరాన్ (ఎసజీని) విజ్ఞప్తి చేసింది. అమెరికా స్థావరాలపై తాము దాడులు చేస్తుండటంతో అక్కడున్న యూఎస్ సైనికులు ఇతర ప్రాంతాల్లో ఆశ్రయం పొందుతున్నారని ఇరాన్ వెల్లడించింది. పశ్చిమాసియా దేశాల ప్రజలు వారి ఆచూకీని వెల్లడించాలని కోరుతున్నాం. అలాగే మీ భద్రత కోసం వారిని బహిష్కరించండని అడిగింది. తమ దాడుల్లో దెబ్బతిన్న అమెరికా స్థావరాలు నిర్జన ప్రాంతాలుగా మారాయని పేర్కొంది. 13 సైనిక స్థావరాలు దెబ్బతిన్నాయని వెల్లడించింది. భూతల దాడుల వార్తల నేపథ్యంలో అమెరికా, ఇజ్రాయెల్ సైన్యాన్ని ఇరాన్ హెచ్చరించింది. నెతన్యాహు, ట్రంప్ చేస్తోన్న మోసానికి మీ పిల్లలను బలిచేయకండంటూ హెచ్చరించింది.**




వినియోగదారులకు షాక్ పెట్రో, డీజిల్ ధరలు పెంచి నయారా న్యూఢిల్లీ: ప్రైవేటురంగ చమురు సంస్థ నయారా ఎనర్జీ వినియోగదారులకు షాకిచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచేసింది. లీటరు పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 చొప్పున పెంచింది. పెరిగిన ధరలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. ఆయా రాష్ట్రాలు విధించే వ్యాట్ ఆధారంగా ఈ పెంపు వర్తిస్తుంది. కొన్ని రాష్ట్రాల్లో ఈ పెంపు గరిష్ఠంగా రూ.5.30 వరకు ఉంటుంది. దేశవ్యాప్తంగా లక్షకు పైగా పెట్రోల్ పంపులు ఉండగా.. రష్యా చమురు సంస్థ అయిన రాస్‌నెఫ్ట్‌కు చెందిన నయారా ఎనర్జీ 6,967 పెట్రోల్ పంపులను ఆపరేట్ చేస్తోంది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరిగిన నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ ధరలను సవరించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. మరో ప్రముఖ ప్రైవేటురంగ చమురు సంస్థ రిలయన్స్-బీపీ మాత్రం పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎలాంటి మార్పూ చేయలేదు. దేశవ్యాప్తంగా 2,185 ఔట్‌లెట్లను జియో-బీపీ నిర్వహిస్తోంది. సుమారు 90 శాతం మార్కెట్ వాటా కలిగిన ప్రభుత్వరంగ చమురు కంపెనీలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ మాత్రం సాధారణ పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎలాంటి మార్పూ చేయలేదు.

యువత యోగక్షేమాలు తెలుసుకుంటూ
ముందుకు సాగిన గౌరు జనార్ధన రెడ్డి....
రైతాంగం కష్టాలు చూసేందుకు ఎక్కని
గడపలేదు దిగని గడపలేదు....
ఈయనతో కష్టాలు చెప్పుకున్నా
ఉద్యోగస్తులు భవన కార్మికులు కర్షకులు...
వైసీపీ నేతలు మాటలు గారడీ తప్ప ప్రజలకు
ఒరగా పెట్టింది ఏం లేదు.
ప్రజలు వింటారంటే కర్నూల్ లో వైసీపీ నేతలు బీచ్ ఏర్పాటు
చేస్తామంటూ ముందుకు వస్తారు అంటూ చలోక్తులు
తన ప్రసంగంలో చేర్చడంలో నేర్పరి..
యువత కార్మిక కర్షకులకు
న్యాయం జరగాలనేదే
ఈయన అభిమతం .....





# శ్రీ గౌరు జనార్ధన్ రెడ్డి
## టి.డి.పి యువనేత

# జనాల మధ్య జనార్ధనుడు

చంద్రశేఖర్, ఎడిటర్, ఉదయం



గౌరు కుటుంబం అంటే నాటికి నేటికీ నందికొట్కూర్ మరియు పాణ్యం నియోజకవర్గాలలో ఎన్నో కుటుంబాలు అభిమానం వినయ విధేయతలు కలిగి ఉన్నాయి అన్న విషయం మన అందరికీ తెలిసిందే. ఈ ప్రజాభిమానమే గౌరూ కుటుంబానికి కంచుకోట అని చెప్పక తప్పదు .అంతటి ప్రజాదరణ కలిగిన కుటుంబం నుండి గౌరు వెంకటరెడ్డి తనయుడు గౌరు జనార్ధన్ రెడ్డి ప్రజల మధ్యకు వచ్చి జన నిరాజనాలు అందుకుంటున్నారు.

కుటుంబ గౌరవ ప్రతిష్టలు మరింత ఎత్తుకు ఎదిగేలా చేసి కార్మికుల నుండి కర్షకుల వరకు పల్లెల నుండి పట్నం దాకా వారి కష్టాలు గమనిస్తూ వారిని అక్కున చేర్చుకొని మీకు నేనున్నానంటూ భరోసానిస్తూ వారి మనసు గెలుచుకున్న యువనేత గౌరు జనార్ధన్ రెడ్డి గత ఎన్నికల్లో తన తల్లి గెలుపు కోసం పాణ్యం నియోజకవర్గంలోని పల్లె నుండి పట్నం దాకా మొత్తం సుడిగాలి పర్యటన చేసి ప్రజల మనోభావాలు తెలుసుకొని వారి సమస్యలకు పరిష్కారం జరగాలంటే తమ తల్లి కి ఓటు వేసి గెలిపిస్తే చేస్తుందంటూ అభయమిస్తూ తన రాజకీయ ప్రయాణానికి శ్రీకారం చుట్టారు. వైసిపి హాయంలో రైతులకు జరిగిన భూకోలతల్లో నష్టపోయిన రైతులను ఆదుకుంటామంటూ వైసీపీ ప్రభుత్వం తీసుకొని వచ్చిన ప్రజా వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చి తన మాతృమూర్తి గెలుపుకు కృషిచేసిన తనయుడు జనార్ధన్ రెడ్డి. అంతే కాక రాష్ట్రంలోనే అత్యంత పెద్ద వైశాల్యం గల పాణ్యం నియోజకవర్గంలో అలపెరుగక ధృడ సంకల్పంతో ప్రజల్లో చైతన్యం తెచ్చి వైసిపి పట్ల ఉన్న ప్రజా వ్యతిరేకతను తెలుగుదేశానికి ఓటు బ్యాంకుగా మారేలా చేసిన దిట్టా ఈయన. ప్రత్యర్థులు కూడా ఈయన చేసే ప్రసంగాలు చూసి నివ్వెర పోయేవారు ఎందుకంటే ఎక్కడ కూడా ప్రత్యర్థుల మనోభావాలు దెబ్బ తినకుండా వారు చేసిన అరాచకాలను ప్రజలకు తెలిపేందుకు వేరవక తన స్టైల్ లో ప్రసంగాలు కొనసాగించి తన మాతృమూర్తి చరితమ్మ గెలుపుకు కృషిచేసిన యువ నేత ఈయన.

యువతను మహిళా ఓటర్లను కూడా తన ప్రసంగంతో వారిని ఆలోచించుకునే స్థాయిలోకి తీసుకువెళ్లే సత్తా ఉన్న యువ నేత గౌరు జనార్దన్ రెడ్డి దే.ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలన్న ప్రజల మనోభవనగా ఉంది .ప్రజల్లోకి వెళ్లి న తర్వాత సామాన్యుల నుండి రైతాంగం దాకా ఉద్యోగస్తులు కూడా వైసీ ప్రభుత్వం నిర్వహాకంతో వారు పడుతున్న అష్ట కష్టాలు చూసి చలించిన యువనేత గౌరు జనార్దన్ రెడ్డి. అక్కడ ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను నిశితంగా పరిశీలించి పరిష్కారం కోసం వెతికారు. యువతకు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించి ఎలాగైనా యువతను పని వైపు మళ్లించాలన్న ధృఢ సంకల్పంతో యువతా నేను మీలో ఒకడిను అంటూ వారితో కలిసిపోయిన యువ కిశోరం జనార్దన రెడ్డి. యువత పెడమార్గం వైపు మళ్ళితే దేశ భవిష్యత్తు దెబ్బతింటుందన్న ఇంగిత జ్ఞానం వైసిపి ప్రభుత్వానికి లేదన్న నిజాన్ని యువత మెదళ్ల లోకి జొప్పించడంలో సఫలీకృతులయ్యారు. నాటి ప్రభుత్వం యువతను నిర్వీర్యం చేసి కబుర్లతో కాలక్షేపం చేసిన వైనాన్ని యువత ముందు నిలిపారు. వినేవారు ఉంటే యువతకు విదేశాల్లో ప్రభుత్వం ఉద్యోగాలు ఇప్పిస్తామని వైసిపి నాయకుడు సకల విభాగాల అధిపతి తన మాటల గారడితో యువతను నమ్మించాలని చూస్తారని. వారు వల విసురుతారని వారికి తెలిసిన గారడితో మాయ చేస్తే యువత వైసిపి వారి వల లోకి వెళ్లకుండా యువతకు దిక్సూచిగా మిగిలారు. అంతేకాక కూటమి ప్రభుత్వంఏర్పడ్డాక వెంటనే తమ నియోజకవర్గాలైన పాణ్యం నందికొట్కూరులో పలు పేరుగాంచిన సంస్థల ద్వారా యువతను ఉద్యోగాల్లోకి ఎంపిక చేయించిన ఘనత ఈయనదే. అంతేకాక ఓర్వకల్ ఇండస్ట్రియల్ కారిడార్ లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే నా లక్ష్యంగా చెప్పుకొచ్చారు. వృద్ధులు అంటే అమిత అనురాగాలు కలిగి ఉన్న యువ నేత జనార్దన రెడ్డి. యువత నిరాశ నిస్పృహలకు లోను కాకుండా మద్యానికి బానిసలు కావద్దని పలు సంస్థలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి అని వారిలో ధైర్యం నూరిపోస్తున్నారు. ఇలాంటి నేత ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తే యువత ముందుండి ఆయన గెలుపుకు బాటలు వేస్తుందని రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు.



అలాగే వైసిపి పార్టీకి సమాధి కట్టడంలో సఫలీకృతులయ్యారు. యువతకు రైతన్నల కు కష్టాలు తీ ర్చే విధంగా ప్రణాళికలు సిద్ధంగా ఉన్నట్లు గౌరూ జనార్దన్ రెడ్డి తెలిపారు. వీటిని శాసనసభ్యురాలు గౌరూచరిత తో చర్చించి ఆ తర్వాత నందికొట్కూరు నియోజకవర్గం ఇన్చార్జి గౌరు వెంకటరెడ్డికి ప్రణాళికలు చూపించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకుంటామ న్న ఆశ గౌరు జనార్దన రెడ్డి మదిలో ఉంది. ఏది ఏమైనప్పటికీ నియోజకవర్గ వర్గా ప్రగతికి పలు ప్రణాళికలు సిద్ధంగా ఉంచుకొని రాబోయే కాలానికి కాబోయే ఎమ్మెల్యేగా గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయని తలలుపండిన రాజకీయ ఉద్దండులు చర్చించుకుంటున్నారు. ఏది ఎలా ఉన్నా గాని ఎంతో ప్రజఅభిమానం ఉన్నప్పటికీ తాను కూడా మీలో ఒకడినంటూ వారితో కలిసిపోవడం ఆశ్చర్యకరమైన విషయం. ఎందుకంటే ఉన్నత చదువులు చదివినప్పటికీ పేదలన్న పార్టీ కార్యకర్తలు అన్నా నాయకులన్న ఎంతో అభిమానం ఉన్న యువనేత మన గౌరు జనార్దన్ రెడ్డి దే.ఏదేమైనప్పటికీ ఇప్పటికే ప్రజలతో కార్యకర్తలతో నాయకులతో మమేకమై పలు సమస్యల పరిష్కారం దిశకు కంకణం కట్టుకున్న



వ్యక్తిగా కాదు శక్తిగా మిగిలారు .అతి త్వరలో ఆయన వివాహం జరగనుంది. శ్రీమతి మహాలక్ష్మి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దంపతుల కుమార్తె డాక్టర్ సనాతనితో వివాహం జరగనుంది. వీరి మామగారు కూడా రాజకీయ నేతలే. ఈయన శాసనసభ్యులు కూడా ఇటు తన కుటుంబం కూడా రాజకీయంగా ఉన్నదే అటు మామ గారి కుటుంబం కూడా రాజకీయంలో ఉన్నవారే. కొసమెరుపు ఎంతో ఉన్నతమైన కుటుంబంలో పుట్టినప్పటికీ కష్టపడి ఉన్నత చదువులు ముగించుకొని ఒక సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న యువశక్తియే ఈ జనార్ధనుడు ఏది ఎలా ఉన్నప్పటికీ ఎవరైనా తమ జీవితాన్ని చూసుకుంటారు కానీ ఈ జనార్ధనుడు కకవికలమైన యువత భవిష్యత్తు గురించి పలు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. పలు ప్రముఖ విద్యాసంస్థలలో ఉన్నత చదువులు చదివినప్పటికి తాను ఋషి వాల్యూ లాంటి విద్యాసంస్థలో ఉపాధ్యాయునిగా తాను గడించిన అనుభవంతో విద్యా వ్యవస్థలో విద్యార్థులకు పాఠ్యాంశాలు ఎలా బోధించాలి అన్న దానిపై సమగ్రంగా ఒక బుక్‌లెట్ తయారుచేసి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు దాన్ని అందజేయగా ఈ బుక్‌ను అమలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడమే తనను అభినందించారు. వాటిని నేతలు అమలు చేస్తారా లేదా అన్నది వెయిట్ చేద్దామా మరి....







Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.